నవతెలంగాణ
మహబూబ్‌నగర్
మంగళవారం | సెప్టెంబర్ 03, 2024 | www.navatelangana.com

తాండూర్ - మహబూబ్‌నగర్ రోడ్డును రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి పరిశీలన

నవతెలంగాణ- హన్వాడ



మండల పరిధిలోని తాండూర్ మహబూబ్‌నగర్ రోడ్డును హన్వాడ మండలం ఇబ్రహీంబాద్ దగ్గర భారీ వర్షాలకు రోడ్డు తెగిపోయింది సోమవారం రాష్ట్ర ప్రత్యేకత కార్యదర్శి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అదనపు కలెక్టర్‌శివేంద్రప్రతాప్ పరిశీలించారు. రాకపోకలను వెంటనే పునరుద్ధరించాలని అధికారులను ఎన్హెచ్ 167 కాంట్రాక్టర్లను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంది వర్షాలు తగ్గు ముఖం పట్టే వరకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎన్హెచ్ అధికారులతో మాట్లాడి వెంటనే పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు అత్యవసర పరిస్థితిలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. తాసిల్దార్ కిష్టా నాయక్ ఎంపీడీవో యశోదమ్మ అధికారులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వ్యాపార సభ్యులను ఆదుకుంటాం

- వ్యాపార సంఘం మండల అధ్యక్షులు గంజి కృష్ణ

నవతెలంగాణ-మిడ్జిల్



చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ అనారోగ్యానికి గురైతే వ్యాపార సంఘం సభ్యులకు సంఘం ఆధ్వర్యంలో ఆదుకుంటామని వ్యాపార సంఘం మండల అధ్యక్షుడు గంజి కృష్ణ తెలిపారు. మండ లంలోని వాడ్యాల గ్రామానికి చెందిన కోట రాఘవేందర్ అనా రోగ్యంతో భాదపడుతున్నారు.సోమవారం సంఘం సభ్యులతో కలిసి రాఘవేందర్ ను పరామర్శించి ధైర్యంగా ఉండు అండగా ఉంటామని చెప్పి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సంఘం ఆధ్వర్యంలో రూ. 40 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యాపార సంఘం ఏర్పడి చాలా తక్కువ రోజులైనా ఆపదలో ఉన్న వారిని అందర్నీ ఆదుకో వడానికి సభ్యులందరూ ముందుకు వస్తున్నారని తెలిపారు.కార్యక్రమంలో వ్యాపార సంఘం సభ్యులు రాజేశ్వర్, జాంగిర్, జహీర్, అశోక్ కుమార్, శ్రీనివాసులు, మాసూం బాబా, కేశవులు, నర్సింలు, మామిడివాడ శ్రీను, కుమ్మరి శ్రీనివాసులు, కేశవులు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే బ్రిడ్జికి శాశ్వత పరిష్కారం చూపిస్తా :ఎంపీ

రాజకీయాలకు అతీతంగా పట్టణ అభివృద్ధి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



భారీ వర్షాలతో రైల్వే బ్రిడ్జి కింద నీరు ఆగి ఇబ్బంది పడుతున్న ప్రజలకు రైల్వే అధికారులతో మాట్లాడి బ్రిడ్జి నిర్మాణం కోసం శాశ్వత పరిష్కారం చూపిస్తామని మహ బూబ్ నగర్ పార్లమెంటు సభ్య రాలు డీకే అరుణ అన్నారు. సోమ వారం స్థానిక ఎమ్మెల్యే శ్రీని వాస్‌రెడ్డితో కలిసి ఆమె మహబూబ్ నగర్ పట్టణం లోని న్యూ మోతినగర్ లోని రైల్వే బ్రిడ్జిని పరిశీలించారు. ముప్పై ఏళ్ల క్రితం నిర్మించిన రైల్వే బ్రిడ్జి వల్ల బ్రిడ్జి కి ఇరువైపులా ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని కొత్త ఆర్‌యుబీ ఏర్పాటు చేసి ప్రజలకు కలిగే ఇబ్బం దులను తొలగించాలని ఎంపీకి వివరించారు.ఎంపి డీకే అరుణ రైల్వే అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా శాశ్వత పరిష్కారం చూపిస్తామని, రైల్వే ద్వారా చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కారం చేస్తానని ఎంపి హామీ ఇచ్చారని, మహిళలు కూడా పెద్ద ఎత్తున వచ్చి రైల్వే బ్రిడ్జి సమస్య గురించి ఎంపి కి కూడా తెలిపారని, మహబూబ్ నగర్ పట్టణం అభివృద్ధి యే ప్రధానంగా అందరం కలిసి పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపి శ్రీమతి డి కె అరుణ గారు, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కౌన్సిలర్స్ జాజి మొగ్గ నర్సింహులు, లక్ష్మణ్ యాదవ్, ఆంజనేయులు, రామాంజనేయులు, నాయకులు సిరాజ్ ఖాద్రీ శివప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా రోడ్డు పనులు

నవతెలంగాణ -హన్వాడ



మండల పరిధిలోని ఇబ్రహీంబాదు గ్రామం దగ్గర ఏర్పాటుచేసిన రోడ్డు భారీ వర్షాలకు తెగిపోయింది. దీంతో రాకపోకలు నిలిచి పోయాయి. అత్యవసరమైన పనులకు హాస్పిటల్ కి వెళ్లేందుకు వీలు లేకుండా పోయి ంది. దీంతో రాకపోకలు నిలిచి పోయాయి. నిత్యవసర వస్తువులు తీసుకు నేందుకు కూడా అవకాశం లేకుండా పోయింది. జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు.అత్యవసర పరిస్థితుల్లో వెళ్లేందుకు తాత్కాలికంగా మట్టి రోడ్డును పునరుద్ధరించి విడిచి పై నుండి వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దీంతో సోమవారం రాత్రి నుండి మట్టి రోడ్డును ఏర్పాటు చేశారు.

కృంగిపోయిన హేమ సముద్రం చెరువు కట్ట

నవతెలంగాణ హన్వాడ



గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లి కుంటలు జరుగును నిండాయి హేమ సముద్రం నిండి అలుగు పారుతుంది దీంతో ఇబ్రహీం బాదు ప్రేమ సముద్రం చెరువు కట్ట రంధ్రం ఏర్పడి కృంగిపోతుంది దీంతో గ్రామంలో రైతులు తీవ్ర నిరాశ చెందుతున్నారు వెంటనే గ్రామస్తులు మండల తాహసీల్దార్ కిష్ట నాయక్ విషయం తెలుపగా ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించారు ఇరిగేషన్ అధికారి చెరువు కట్టను పరిశీలించి తాత్కాలికంగా మరమ్మత్తులు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు వేస్తా యాదయ్య కొత్త అంజిరెడ్డి శ్రీనివాసులు కు రుమూర్తి గౌడ్ తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

మల్కచెరువుకు గండి



మహమ్మదాబాద్: గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి మండల పరిధిలోని అతిపెద్ద చెరువు, ఆదివారం కురిసిన వర్షానికి నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో చెరువు కట్టపై గండి ఏర్పడింది.సోమవారం ఎంపీడీవో దేవన్న,ఎస్ఐ శేఖర్ రెడ్డి, చెరువు కట్టపై పడ్డ గండిని పరిశీలించారు.ఇరిగేషన్ అధికారులను చెరువు కట్టపై ఏర్పడిన గండిని మూసి పనులు పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు.

వర్షానికి కూలిన ఇల్లు తప్పిన ప్రమాదం

నవతెలంగాణ -మహమ్మదాబాద్



గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి మండల పరిధిలోని నంచర్ల గ్రామంలో మున్నూరు చెన్నయ్య(చంద్రయ్య) వర్షానికి సోమవారం ఇల్లు కూలిపోవడంతో ప్రమాదవశాత్తు ఎవరికి ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.వెంటనే అధి కారులు సంఘటన స్థలానికి చేరుకొని ఇల్లు కాలి చేయించి సురక్షిత ప్రాంతానికి తరలించారు. చెన్నయ్య కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి లక్ష్మారెడ్డి సవాల్

నవతెలంగాణ- జడ్చర్ల

మాజీ మంత్రి డా. లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి సవాల్ విసిరారు. జడ్చర్ల పట్టణంలో సోమవారం మధ్యాహ్నం మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తనపై చేసిన ఆరోపణలు వాస్తవం కాదని చెప్పుకొచ్చారు ప్రస్తుతం ఉన్న 100 పడకల ఆసుపత్రి ని మొదటగా పాత ప్రభుత్వ ఆస్పత్రి పక్కన ఉన్న గ్రామ పంచాయతీ స్థలం లో నిర్మించాలని శంకుస్థాపనచేయగా అక్కడ ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేయడంతోప్రస్తుతం ఉన్న దగ్గర ప్రభుత్వ స్థలం కొంతమంది దగ్గర ఉన్నది.కొత్త ఆసుపత్రి నిర్మాణం చేయాలనె ఆలోచనతో వారితో మాట్లాడి నా సొంత డబ్బులు వారికి చెల్లించి ప్రభుత్వని కి అ యొక్క స్థలాన్ని అప్పగించడం జరిగింది అనంతరం నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది. అప్పుడు నేషనల్ హైవే రోడ్డు బిడ్జి నిర్మాణం జరగలేదన్నారు. తరువాత రోడ్డు రావడం హైట్ గా వేయడం జరిగింది.ఇప్పుడు ఎమ్మెల్యే పలు సందర్భాల్లో మాట్లాడుతూ టౌన్ కు దూరంగా ఉన్నది తన ఇంటికి దగ్గరలో కట్టు కున్నాడని నీళ్లలో మునుగుతున్నది అంటున్నారు జడ్చర్ల టౌన్ లో 3 ఎకరాల భూమి ఎమ్మెల్యే కొనుగోలు చేసి ఇస్తే నేను నా సొంతంగా ఆసుపత్రి ని కట్టిస్తానని పత్రిక ముఖంగా తెలియచేస్తున్నారు. అలాగే సిఎస్ఆర్ ఫౌండేషన్ కి ఎస్ ఈ జెడ్ నుంచి నిధులు జమ చేయడం జరుగుతుంది అన్నారు సిఎస్ఆర్ ఫౌండేషన్ కి ఒక్క రూపాయి జమ అయినట్లు నిరూపిస్తే నేను రాజకీయాలను చేయను అన్నారు అలాగే బాలనగర్ ఉండి గంగాపూర్ వరకు డబల్ రోడ్డు 56 కోట్లతో తానే తీసుకొచ్చాను అని అన్నారు ఒకవేళ అనిరుద్ రెడ్డి తీసుకు వచ్చినట్లయితే జీవో కాపీని పత్రికాముఖంగా ప్రజలకు తెలియజేయాలన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వ స్థలాలను కబ్జా చేశారని ఎమ్మెల్యే ఆధారంతో నిరూపిస్తే అట్టి భూములను తానే స్వయంగా ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేస్తాన్నారు.ఒకవేళ నాపై చేసిన ఆరోపణలు నిరూపించలేక పోతే ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఏం చేస్తారో కూడా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి జడ్చర్ల ప్రజలకు తెలియజేయాలన్నారు. నాపై చేసిన ఆరోపణలు రుజువులతో వెచ్చల పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆల్ పార్టీ నాయకుల సమావేశం నిర్వహించి చర్చించాలన్నారు ఒకవేళ నేను తప్పు చేసినట్టు రుజువైతే రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పు కుంటా అన్నారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి ప్రజలు మంచి అవకాశాన్ని ఇచ్చారు కాబట్టి అభివృద్ధి చేసి చూపించాలన్నారు. ఈ యొక్క సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలమూరులో బీభత్సం

- వరదల నుంచి తేరుకోని కాలనీలు
- ఇండ్లమధ్యన పారుతున్న కాల్వలు
- ఇంటి నిర్మాణ సమయంలో తీసుకోని జాగ్రతలు
- సమస్యల్లో లోతట్టు ప్రాంతాల ప్రజలు
- కన్నీరు మున్నీరు పెడుతున్న పేదలు
- జిల్లా సీపీఐ(ఎం) అధ్యర్యంలో సమస్యలు పరిశీలన

రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల నుంచి పాలమూరు ప్రజలు ఇంకా తేరు కోలేదు. లోతట్టు ప్రాంతాలు ఎస్సీ,బీసీ కాలనీలో 48 గంటలయినా... ఇళ్ల నుంచి నీరు పోవడం లేదు. ఇంటి నిర్మాణ సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనలను గాలికి వదలడం వల్లనే ఈ దుస్థితి నెలకొన్నదని ప్రజాసంఘాల విమర్శిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని బాబు జగ్జీవన్‌రాం నగర్ , హరిజన వాడతో పాటు మైనార్టీలు ఉండే కాలనీలు నీటి నిల్వతో దుర్గంధం వెదజల్లుతోంది. సమస్యల్లో ఉన్న కాలనీలపై దృష్టి సారించి వారికి సహాయ సహకరాలు అందించాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా కొందరు మున్సిపల్ అధికారులను ప్రభావితం చేసి ఇంటి నిర్మాణాల కోసం అనుమతులు తీసుకోకుండా విచ్చలవిడిగా వ్యవహరించడం వల్లనే ఈ దుస్థితి నెలకొందనే విమర్శలు వస్తున్నాయి.వరదలు వచ్చినప్పుడే హడావుడి కాకుండా దీర్ఘకాలిక ప్రణాళికల ద్వారా సమస్యలను పరిష్కారం చేయాలని పట్టణ ప్రజలు మేదావులు, ఉద్యోగులు కోరుతున్నారు. సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పట్టణంలో నీట మునిగిన కాలనీలను పరిశీలించారు. ఈసందర్భంగా నవతెలంగాణ ప్రత్యేక కథనం

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



మహబూబ్‌నగర్ జిల్లాలో కురిసిన వర్షాల వల్ల 48 గంటలు దాటినా... ఇంకా వరద బీభత్సం నుండి పట్టణ ప్రజలు తేరుకోలేదు. ఇండ్ల మధ్యన మురుగు కాల్వ ద్వారా నీరు ప్రహసిస్తూనే ఉంది. ముందు చూపు లేని అధికారుల వల్లనే ఇంతటి సమస్యలు ఉన్నాయనే విమర్శలు వస్తున్నాయి. మైసమ్మ వెనకభాగం హరిజన వాడలో దుర్గంధం వెదజల్లుతోంది.వాసనకు ముక్కుపుటలు అదురుతున్నాయి.వర్షం దాటికి కొమ్ము చిన్న మన్నెం ఇళ్ల కూలిపోయింది.వర్షాలు కురుస్తుండటంతో ముందు జాగ్రతలో భాగంగా వారు మట్టి ఇంటిలో లేకపోవడం వల్ల పెద్ద ప్రమాదం తప్పింది.ఎస్సీ కాలనీలోనే కాదు కమ్యూనిటీ హాలు ముందు బురద మయం అయ్యింది.విచిత్రం ఏమంటే ఇక్కడే కొందరు ఆధునికంగా ఇంటినిర్మాణం చేయించు కున్నారు. ఇక్కడ మురుగు కాల్వలు, రోడ్డు సౌకర్యం లేకుండా విచ్చలవిడిగా నిర్మాణాల వల్ల వరద నీటికి దారి లేక పోవడంతో ఇంటి మద్యలో నీరు నిలిచి చెరువులను తలపి స్తున్నాయి. పెద్ద పెద్ద ఇండ్లు ఎత్తులో నిర్మాణం చేసుకున్నారు.చిన్న రేకు, పెంకుటిళ్లలోకి బురద నీరు రావడం ఇక్కడ ఆందోళన కల్గించే విషయం. ఇంటి నిర్మాణాల సమయంలో పట్టణ ప్లానింగ్ అధికారులు సరిగ్గా



వ్యవహరిస్తే ఈ సమస్య రాదు. నీరు పోకుండా సీసీ రోడ్లు వేయడానికి అవకాశం లేకుండా ఇండ్ల నిర్మాణం చేస్తుంటే అధికారులు చూస్తూ ఎందుకు ఉన్నారో చెప్పాలి. ఎర్రగుంట, పాలిటెక్నిక్ వెనకాల నుండి నీళ్లు వస్తున్నాయి. వీటికి దారి చూపాల్సిన అవసరం ఉంది. ఇమామ్‌సాబ్ కుంట సమీపం నుండి కనీసం పాదా చారులు పోవడానికి కూడా వీలు లేకుండా ఉంది.ముఖ్యంగా బస్టాండ్ సమీపంలోని బాబుజగ్జీవన్‌రాం నాగర్ కాలనీ నీట మునిగాయి. ఇళ్లలోకి బురద నీరు వచ్చి చేరింది.రాత్రంతా జాగారం చేస్తున్న పరిస్థితులున్నాయి.

ఇక్కడికి ఎమ్మెల్యే వచ్చి సమస్యలను చూసినా...పరిష్కారం కాలేదు. వరద బీభత్సం వల్ల ప్రమాద స్థాయిలో ఉన్న పట్టణ ప్రజలను అధికారులు ఆదుకోవాలని ప్రజాసంఘాలు కోరుతున్నారు.

శాస్త్రీయ పద్ధతి ద్వారా పట్టణ సమస్యలను అధ్యయనం చేయాలి.

పాలకులు శాస్త్రీయ పద్ధతిలో సమస్యలను అధ్యయనం చేయాలి. ముఖ్యంగా పట్టణ ప్లానింగ్ అధికారులు సమగ్ర సర్వే ద్వారా సమస్యలను వెలికి తీయాలి. తద్వారనే పరిష్కారం చేయాలి. విచ్చలవిడిగా అనుమతులు ఇవ్వడం కాదు అనుమతులకు ముందు సమస్యలు గుర్తించాలి. అధిక వర్షాలు వస్తే..నీటిగమనం రహదారులు డ్రేనేజీ సమస్య ఏమిటి తదితర సమస్యల పట్ల సమగ్ర అధ్యయనం చేయాలి.వరదల వంటి విపత్తులు వస్తే. జనజీవనానికి ఎటువంటి ప్రమాదం రాకుండా చూడాల్సిన బాద్యత పట్టణ అధికారులదే.

కిల్లే గోపాల్, ఎన్ కురుమూర్తి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

శాశ్విత పరిష్కార మార్గం చూపాలి

- వరద ప్రాంతాలను పరిశీలించిన సీపీఐ(ఎం) బృందం

నవ తెలంగాణ-మహబూబ్ నగర్

భారీ వర్షాలు వచ్చినప్పుడు మహబూబ్‌నగర్ పట్టణంలో జరుగుతున్న ముంపు ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం అన్వేషించాలని సీపీఐ(ఎం) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కే .గోపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి చంద్రకాంత్ వరద మునక ప్రాంతాలను . ఎర్రకుంట పరివాహక ప్రాంతం కురువిని శెట్టి కాలనీ, పాత పాలమూరు దళితవాడ, హబీబ్ నగర్ ,లక్ష్మీ నగర్ కాలనీ, చిక్కుడు వాగు ,మోతీ నగర్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. వేల ఇండ్లలోకి వరదపు వరద నీరు చేరిందన్నారు. పట్టణంలోని పలు కాలువలు పొంగిపొర్లి ప్రజల ఇళ్లల్లోకి రోడ్ల మీదికి వరద నీరు చేరిందని,ఎర్రకుంట, పెద్ద చెరువు, ఇమామ్ సాబ్ కుంటా, గాండ్లను చెరువు, పాలకొండ చెరువు, దొడ్లోనిపల్లి చెరువు, కొత్తచెరువు, పట్టణ పరివాహంలోని చెరువులు కుంటలు పొంగిపొర్లి పట్టణాన్ని ముంచేస్తాయని పాతపాలమూరు దళితవాడలో నేడు కూడా ఇండ్లలోకి నీళ్లు చేరుతున్నాయని, పాత పాలమూరు దళితవాడలో కొమ్ము చిన్న మన్యం ఇల్లు కూలిపోయిందన్నారు. భారీ వర్షాలు వచ్చినప్పుడు తాత్కాలిక ఉపశమన చర్యలు కాకుండా, పట్టణంలో లోతట్టు ప్రాంతాలకు వరద నీరు చేరకుండా నిర్దిష్ట కార్యాచరణ చేపట్టాలన్నారు. నిపుణులైన బృందాలను ఆయా ఏరియాల్లో పర్యటింపజేసి శాశ్వత చర్యలకు కార్యాచరణ దీర్ఘకాలిక భవిష్యత్తు చర్యలు చేపట్టాలని, ఇలాంటి ఉపద్రవాలు వచ్చినప్పుడు లోతట్టు ప్రాంతాలు కానీ చెరువులు,కుంటలు పరివహా క ప్రాంతాలు మునగకుండా దీర్ఘకాలిక చర్యలు తీసుకోవాలని ,వరద ప్రాంతాల్లో నిర్వాసితులైన కుటుంబాలకు నిర్దిష్టంగా సహాయక చర్యలు చేపట్టాలని, శాశ్వత మురికి కాలువలు ఏర్పాటు చేయాలన్నారు. కూలీన ఇండ్లకు తక్షణమే నష్టపరిహారం అందించాలన్నారు. తెగిన రోడ్లకును కాల్వలను నీటి పైప్ లైన్ లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని కోరారు. పట్టణ జనాభా కు అవసరమైన అంతర్గత రోడ్లను అంతర్గత మురుగు కాల్వలను నిర్మించాలని ,ట్రాఫిక్ నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రజా ప్రతినిధులు, నిపుణులు, ప్రజా సంఘాలు అధికారుల తో సంయుక్త మీటింగ్ ఏర్పాటు చేసి వారి సూచనలు సలహాలు తీసుకొని వరద నివారణ చర్యల కోసం కృషి చేయాలని వారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, విష్ణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

- మండల ప్రత్యేక అధికారి వెంకటేష్

నవతెలంగాణ- మిడ్జిల్

భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని సీజన్లో వచ్చే వ్యాధులపై ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని మండల ప్రత్యేక అధికారి వెంకటేష్ అన్నారు. మిడ్జిల్ లో భారీ వర్షాలు కురవడంతో ప్రభుత్వ ఆస్పత్రిలోకి వరద నీరు రవడంతో ఆస్పత్రి పరసరాలను సోమవారం తాహసీల్దార్ రాజునాయక్,ఎంపీడీవో గీతాంజలితో కలిసి పరిశీలించారు. భారీ వరద రావడంతో మందులు, రికార్డులు, పరిశీలించారు, ఆస్పత్రికి వచ్చే రోగులతో మాట్లాడారు, రికార్డులు హాజరు పట్టికలను సిబ్బంది పనితీరును డాక్టర్ శివకాంతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి వెంకటేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. సీజన్లో వచ్చే వ్యాధులు మలేరియా, జ్వరము,డెంగ్యూ, రోగాల బారిన పడకుండా ప్రజలకు ప్రతిరోజు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజలు జ్వరాలతో ఆసుపత్రికి వస్తే పరీక్షలు నిర్వహించాలని సరిపడ మందులను జిల్లా నుండి తెచ్చుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. అందులో కొడతా ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయన్న, వైద్య సిబ్బంది దేవయ్య జంగయ్య సంపత్ కుమార్ తదితరులు ఉన్నారు.

పంటల నష్టపరిహారాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం

మిడ్జిల్ : జిల్లాలలో భారీ వర్షానికి మునిగిన వరి, పత్తి , పంటల నష్టపరిహారాన్ని క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులతో పరిశీలించి నష్టపరిహారాన్ని రైతులకు అందే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని వ్యవసాయ జిల్లా అధికారి వెంకటేష్, జిల్లా సహాయ సంచాలకులు ఆంజనేయులు అన్నారు. సోమవారం మండలంలోని మున్ననూరు, వాడ్యాల, గ్రామాలలో భారీ వర్షానికి నీటి మునిగిన వరి పంటలు, పత్తి పంటలను, రైతులు మల్లికార్జున్ రెడ్డి రాజేష్ కుమార్ ,బీర్ల మల్లయ్య నాగయ్య, పర్వతాలు పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాల నుండి పంటల సంరక్షణకు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు రైతులు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, భగత్ గౌడు, ఆశ్ర ఫాతిమా మున్ననూరు మాజీ సర్పంచ్ జంగయ్య, రైతులు వెంకట్ రెడ్డి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటికను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- పోలీసులకు ఫిర్యాదు చేసిన రజక సంఘం నాయకులు.

నవతెలంగాణ -బాలానగర్.

బాలానగర్ మండల కేంద్రంలో రజకులకు కేటాయించిన స్మశాన వాటికను గుర్తుతెలియని వ్యక్తులు స్మశాన వాటికను ధ్వంసం చేయటంతో సోమవారం సంఘం నాయకులు పోలీసులకు గ్రామ పెద్దలకు ఫిర్యాదు చేశారు. గ్రామ పెద్దలు పోలీసులు పంచనామా నిర్వహించారు గత 70 సంవత్సరాల నుండి లక్ష్మారెడ్డి తమకు కేటాయించిన స్మశాన వాటికను లెవెల్ చేయటంతో ఈ స్థలాన్ని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కూడా పరిశీలించారని తెలిపారు. బాలానగర్ ఎస్సై తిరుపాల్ జి. సర్పంచ్ భర్త తిరుపతి. రవికుమార్. రామయ్య. భాస్కర్. సత్యం. పలువురు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

పేద ప్రజల గుండెల్లో వైయస్సార్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలుగు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, నవనీత , సిజె బెనహర్, అజ్మత్ అలి, రాములు యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మిడ్జిల్ :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పేదల తలరాతను మార్చిన విధాత చరిత్రలో చిన్న రామ రాజ్యాన్ని కళ్ళ ముందే చూపించిన స్ఫూర్తిదాత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్‌రెడ్డి అన్నారు.రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ ఆధ్వర్యంలో పూలమాలేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అల్వాల్ రెడ్డి,మల్లికార్జున్ రెడ్డి ,సాయిలు, మాజీ ఎంపిటిసి సభ్యులు మహమ్మద్ గౌస్, బాలయ్య రాములు జహీర్ ఉస్మాన్ అశోక్ కుమార్, మున్ననూరు వెంకటయ్య, కృష్ణ యాదవ్, బంగారు ,ప్రేమ్ కుమార్, భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు పసుల శివ పాల్గొన్నారు.

గణేష్ మంటపాలను ఆన్‌లైన్ నమోదు: ఎస్పీ

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

భద్రత బంధవస్తు కొరకే గణేష్ మఠపాల ఆన్లైన్ నమోదు విధానం పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలని జిల్లా ఎస్.పి.డి.జానకి నిర్వాహకులకు తెలిపారు.శనివారం అంబేద్కర్ కళాభవన్లో గణేష్ ఉత్సవ కమిటీ బాధ్యులు ఇతర విభాగాల సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్‌లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ, మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని ఆమె తెలిపారు. ఈ యొక్క సమాచారం ద్వారా భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందని , ఆన్‌లైన్ ఇన్ఫర్మేషన్‌కు ఎటువంటి రుసుము లేదని ఎస్పీ తెలిపారు.ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి, 100కి కానీ జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్‌నెంబర్ 8712659360కి సమాచారం అందించాలని సూచించారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పద్మ మున్సిపల్‌చైర్మన్ ఆనంద్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్, ఎలక్ట్రికల్ అనంతయ్య, వెంకటేశ్వర్లు, వర్టికల్ సుదర్శన్, యాదిరెడ్డి,గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు అధికారులు పాల్గొన్నారు.




మత్తడిని ముద్దాడిన చెరువులు

- జోరు వానతో రైతులలో ఆనందం
- 20 ఏళ్ల తర్వాత నీటితో కలకలాడుతున్న గుంటలు చెరువులు
- నష్ట నివారణ చర్యలలోఅధికార యంత్రాంగం

ఎడతెరిపి లేని వానతో జిల్లా ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్న... రైతులలో ఆనందం. జోరు వానతో జిల్లాలోని చెరువులు కుంటలు జలకల సంతరిం చుకుంది. ఏకబిక్కిన వర్షం కురుస్తుండడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం. కొన్ని ప్రాంతాల్లో రోడ్లు తెగడం ఇళ్లల్లోకి నీళ్లు రావడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు. వేగం తగ్గించుకొని నడుపుతున్న వాహనదారులు. దాదాపు 20 ఏళ్ల తర్వాత గడచిన 24 గంటలలో కురిసిన వర్షంతో భూగర్భ జలాలు పెరిగి రెండు లేక మూడు పంటలు పండించుకోవచ్చు అన్న ఆనందంలో అన్నదాతలు. దశాబ్దం నర తర్వాత మత్తడిని ముద్దాడిన చెరువులను చూసి గ్రామీణ ప్రాంతంలోని యువత కేరింతలు వేస్తూ సెల్ఫీలు దిగుతున్నారు. సెలవు రోజు అయిన ప్రభుత్వ ఆదేశాలతో ప్రభుత్వ యంత్రాంగం ప్రజలను ఇబ్బంది కలగకుండా ప్రాణ ఆస్తి నష్టాలు జరగకుండా ఒరుగులు పరుగులు తీస్తున్నారు.

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్‌నగర్ జిల్లా లో గడచిన 15 నుండి 20 సంవత్సరాల లో కనిపించని వర్షం ఇప్పుడు గడచిన 24 గంటల లో భారీ వర్షం కురవడంతో జిల్లాలోని 1085 కుంటలు చెరువులు అలుగులు పారుతున్నాయి. ఉదాహరణకు మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని మాల కుంట చెరువు శనివారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి 20 ఏళ్ల తర్వాత మత్తడి పారుతుంది. కొన్నిచోట్ల గుంటలకు చెరువులకు గండీలు పడడం తూములు తెరిచి ఉండడంతో నీరు వృథా పోతున్న దృశ్యాలు కనిపించాయి. చిన్న నీటిపారుదల శాఖ అధికారులు మర మ్మతులు చేసే పనిలో నిమగ్నమై ఉన్నారు. అర్ధరాత్రి మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ ముందు ఉన్న పోచమ్మ గుడి, లక్ష్మీ నగర్ కాలనీ, కురువ శెట్టి కాలనీ, జగ్జీవన్ రామ్ కాలనీ , పాత ఆర్టీవో కార్యాలయం దగ్గర మీరు ఇండ్లలకు చోరీ ఇబ్బందులు పడ్డారు. గత ఎన్నో రోజులకి తమ్మి ఇక్కడ నాలాలను కబ్జాలు చేసి ఇల్లు నిర్మించుకోవడంతో ఈ వర్షానికి ఇబ్బందులు తప్పడం లేదు. అన్వాడ గండీడు మందబాదు మండలాలలో రహదారులు తెగిపోయినాయి. భారీ వర్షాలు కురువవు చెరువులు కుంటలలో సికం పట్టాదారులు వేసుకున్న పంటలు మునిగిపోయినట్లు తెలుస్తుంది. జడ్చర్ల నియోజకవర్గం లో సరైన ప్రణాళిక లేకుండా నిర్మించిన ప్రభుత్వ నియోజకవర్గ ఆస్పత్రి గడచిన 24 గంటల్లో నీటిలోనే ఉన్నది. మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని కోడూరు గ్రామ శివారులో కస్తూర్బా విద్యాలయం చుట్టూ నీరు చేరింది. దీంతో అధికారులు అక్కడికి చేరుకొని అక్కడున్న పరిస్థితులను తెలుసుకున్నారు. చేపలు ఉన్న కొన్ని చెరువుల దగ్గర ఈ వాన రాకతో వాగుల్లోకి ఎగబాకుతున్న చేపలను పట్టెందుకు సెల్ఫీలు దిగేందుకు గ్రామీణ ప్రాంత ప్రజలు యువత పరుగులు తీస్తున్నారు.

జోరు వాన కొన్ని నష్టాలు తెచ్చి పెట్టింది

వర్షాధారంపై ఆధారపడి ఆరుతడి పంటలు వేసిన రైతులకు ఈ 24 గంటల భారీ వర్షం కొంత నష్టం తెచ్చి పెట్టినట్లు రైతులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. పచ్చ జొన్న ఈ వర్షానికి నల్ల బారే అవకాశం ఉన్నది చెరువులు కుంటలలో చిక్కం పట్టాదారులు వేసుకున్న పంటలు నీటా మునిగినాయి..కొన్నిచోట్ల పంట పొలాలకు కూడా వరద నీరు రావడంతో పంట నష్టం జరిగింది. రహదారులు తెగి రాకపోకలకు ఆటంకం కలుగుతున్నది. విద్యుత్తు అంతరాయంతో పరనా గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వృద్ధులు ఈ వర్షపు చల్లటి గాలులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం పాఠశాలకు బందు ప్రకటించడంతో విద్యార్థులు బయటకు వెళ్లి వాగులుకుంటల్లో ప్రమాదాల గురవుతారేమో అనే భయంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
మంగళవారం | సెప్టెంబర్ 3, 2024 | www.navatelangana.com

కొండచిలువ పట్టివేత



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణ సమీపంలోని రైతు రాము తన పొలంలో బావికి కంచెగా ఏర్పాటు చేసిన వలలో సోమవారం భారీ కొండ చిలువ చిక్కుకుంది. వెంటనే రైతు డయల్ 100కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. దీంతో బ్లూ కోర్టు డ్యూటీలో ఉన్న బాలీశ్వర్ రెడ్డి, బాలరాజు వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న స్నేక్ సొసైటీ సభ్యుడు కృష్ణసాగర్‌కు సమాచారం ఇచ్చారు. కృష్ణసాగర్ ఆత్మకూరు చేరుకొని స్థానిక సీఐ శివకుమార్ ఆధ్వర్యంలో వలలో చిక్కుకున్న కొండచిలువను సురక్షితంగా బయటకు తీశారు. ఈ సందర్భంగా త్మకూర్ సిఐ శివకుమార్ మాట్లాడుతూ మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల నీటి ప్రవాహానికి మొసలులు, కొండ చిలువలు వచ్చే ప్రమాదం ఉందని పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఆత్మకూరు ఎస్సై నరేందర్ రెడ్డి , సిబ్బంది తిరుపతిరెడ్డి, బాలిశ్వర్ రెడ్డి, బాలరాజు ,శ్రీహరి పాల్గొన్నారు.

ఈనెల వరకు పోలీస్ యాక్ట్ అమలు

నవతెలంగాణ-వనపర్తి రూరల్



జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని ఈ నెల 30 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఎస్పీ రావుల గిరిధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు సమావేశాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వా ఆస్తులకు నష్టం కలిగించే విధంగా, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని పేర్కొన్నారు.

నిబంధనల ప్రకారమే నడుచుకుందాం

- ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే పూజలు చేసే నైజం కాదు
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



మర్రికుంట చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

చెరువులు, వరద కాలువల ఏర్పాటుతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పరమైన ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా తప్పకుండా నిబంధనలు పాటించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం వనపర్తి పట్టణంలోని మర్రికుంట చెరువును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మర్రికుంట చెరువు అభివృద్ధి పేరుతో గత పాలకులు అందిన కాడికి దోచుకొని వదిలేశారన్నారు. నేడు చెరువు నిండి వరద నీరు పట్టణంలోని పలు కాలనీలలోకి వచ్చి చేరుతోందన్నారు. వరద నీరు ఇళ్ల మధ్య నిలవకుండా సత్వర చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కట్ట పెంచేసి అలుగును తవ్వేయడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చెరువు అలుగుపారి నీళ్లు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వరద సహాక చర్యల్లో పాల్గొంటే కొంత మంది ఇళ్లల్లోకి చేరే నీళ్లకు పూజలు చేసి సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎవరు సంబరాలు చేసుకున్నా మనం ప్రజా సేవ లోనే ఉండాలని కార్యకర్తలకు సూచించారు.

కృష్ణానది, చెరువుల పరిశీలన

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలం జూరాల గ్రామ సమీపంలోని కృష్ణానది ప్రవాహం, అమర చింతలోని చెరువును సోమవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు, గొర్రెల, పశువుల కాపరులు మేతకు నది వైపు వెళ్లరాదని సూచించారు. చెరువులు, కుంటలు, బావులు, నీటితో కలకలాడుతున్నాయి కావున ప్రతి ఒక్క రైతు సంతోషంగా పంటలు పండించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్ ,మాజీ అధ్యక్షులు రహమతుల్లా, సీనియర్ నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, జూరాల మాజీ సర్పంచ్ మహమూద్, పిన్నించర్ల మాజీ సర్పంచ్ మచ్చేందర్‌గౌడ్, టాంకి అంజనేయులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అమరచింత చెరువులో జలాలకు ఎమ్మెల్యే వాకటి శ్రీహరి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్‌కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామన్‌పాడ్ ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలంలోని రామన్‌పాడ్ ప్రాజెక్టును సోమవారం ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాజెక్ట్ గేట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై కాంగ్రెస్ నాయకులు,అధికారులతో చర్చించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో రామన్‌పాడ్ ప్రాజెక్టు చాలా పేరెన్నిక గలదన్నారు. ఊకచెట్టు వాగుపై ఉన్న కొత్తపల్లి బ్రిడ్జి నుంచి రామను పాడ్ ప్రాజెక్ట్ వరకు బోటింగ్ ఏర్పాటు చేస్తే సందర్శకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అందుకు పర్యాటక శాఖ మంత్రిని ఆహ్వానించి రామన్ పాడ్ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ప్రాజెక్టుతో పాటు దగ్గరలో ఉన్న నెమళ్ళతిప్ప గుట్ట ప్రాంతం అందాలు, దేవాలయాలు సందర్శకులను ఆకట్టుకుంటాయన్నారు. వాహన దారులకు రవాణా సౌకర్యం మెరుగుగా ఉండేందుకు బీటీ రోడ్డును ఏర్పాటు చేసేందుకు అధికారులతో చర్చిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ జేఈ రనీల్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపోగు ప్రశాంత్, వైస్ చైర్మన్ కాగితాల తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు గజ్జల నాగన్న, ప్రధాన కార్యదర్శి జగదీష్, ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ,మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి అంజద్ అలీ,నాయకులు వెంకట్ నారాయణ, రాజిరెడ్డి, సాయిబాబా,శ్రీదర్ రెడ్డి,శ్రీనివాసులు,ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండాలి

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడకుండా మండల కాంగ్రెస్ నాయకులు అందరూ అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని వడ్డే కృష్ణ చాయ్ క్లబుకు వచ్చిన జీఎంఆర్‌ను మండల నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. పాత ఇండల్లో ఉంటున్న వారికి, వాగులు, చెరువుల దగ్గరికి వెళ్ళే వారికి అవగాహన కల్పించి అప్రమత్తంగా ఉండేటట్లు చూడాలన్నారు. ఎప్పటికప్పుడు అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు సత్యశీల రెడ్డి, మనివర్ధన్ రెడ్డి, రాములు, హాసన్, బాలస్వామి, బాను, శంకర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి నాయకుల పరామర్శ

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని జూరాల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రకాశం లింగం సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవి కుమార్‌యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పరమేష్, మాజీ అధ్యక్షుడు రహమతుల్లా, జూరాల మాజీ సర్పంచ్ మహమూద్, కాంగ్రెస్ నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్ ,గంగా, మచ్చేందర్ గౌడ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సహాయం


నవతెలంగాణ- వనపర్తి

శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామానికి చెందిన గోపాల్, నాగరాజు ఇండ్లు వర్షానికి కూలిపోగా ఈ విషయం తిరుమల మహేష్ ద్వారా తెలుసుకున్న నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు బాధితులకు ఆర్థిక సాయం అందజేసినట్లు సంఘ జిల్లా అధ్యక్షుడు అశ్విని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు మాందాపురం కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి చింత కుంట నాగరాజు, వనపర్తి పట్టణ అధ్యక్షుడు అశ్విని చంద్రకుమార్, క్యాషియర్ సిద్దు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి చందాపూర్ పాండు తదితరులు పాల్గొన్నారు.

ఇలా ఉంటే.. వైద్యం ఎలా..?

- శిథిలావస్థలో పీహెచ్‌సీ భవనం
- మందుల స్టోర్‌రూం, స్టాఫ్‌రూంలో వర్షం నీరు
- సెలైన్ బాటిల్స్‌కు తాళ్లేదిక్కు
- ఇబ్బందులు పడుతున్న రోగులు, సిబ్బంది

అసలే
వర్షాకాలం.. ప్రభలుతున్న సీజనల్ వ్యాదులు.. ఆస్పత్రికి రోగుల తాకిడి..
కానీ పెచ్చులూడుతున్న గదులు.. వర్షంనీటితో తడుస్తున్న బెడ్లు.. స్టాండ్లు లేక తాడుతో వేలాడుదీస్తున్న సెలైన్ బాటిల్స్ ఇది జాతీయ రహదారిపై ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దుస్థితి ..
ఇలాంటి ఆస్పత్రిలో రోగులకు వైద్యం ఎలా అందుతుందని రోగుల బంధువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



పెచ్చులూడిన పైకప్పు..

వర్షం నీటితో తడిచిన మందులు



స్టాఫ్‌రూంలో కారుతున్న నీరు



బాత్రూంవద్ద అపరిశుభ్రత..



చికిత్సా గదిలోకి చేరిన నీరు

నవతెలంగాణ -పెబ్బేరు

మండల కేంద్రంలోని ప్రథమిక వైద్య కేంద్రం భవనం శిథిలాస్థకు చేరడంతో రోగులతో పాటు వైద్య సిబ్బంది ఎప్పుడు ఏప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆస్పత్రికి సీజనల్ వ్యాధుల బారిన పడిన రోగుల తాకిడి అధికంగా ఉంది. రోగులకు సరిపడ వసతులు లేక పోవడంతో పాటు ఉన్న గదులు సైతం శిథిలావస్థకు చేరి వర్షపు నీరు కారుతోంది. ప్రమాదాల్లో గాయపడ్డవారికి ఫస్టెయిడ్ చేసే గది పైకప్పు పెచ్చులూడి పడుతుండడంతో అది ఎప్పుడు కూలుతుందోనని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రిలో మందులు నిలువ చేసే గదిలో సైతం వర్షం నీరు కారుతోంది. అయినా అదే గదిలో మందులు నిలువ చేస్తున్నారు. చంటి పిల్లలకు వేసే వ్యాక్సిన్లు భద్రపరిచే గదిలో వర్షపునీరు కారుతోంది. కరెంటు పోతే జనరేటర్ లేక పోవడంతో వాక్సిన్ కోల్డ్ చేసే పరిస్థితి లేదని స్టాఫ్ నర్సులు, ఏఎస్ఎంలు ఆందోళనలో వ్యక్తం చేస్తున్నారు. ఇక ఆసుపత్రిలో పడకలు లేకపోవడం, సెలైన్ బాటిళ్ల పెట్టడానికి రెండే స్టాండ్లు ఉండటంతో ఎక్కువ మంది పేషెంట్లు వస్తే గోడకు తాడు కట్టి సెలైన్ బాటిల్ ఎక్కించాల్సిన పరిస్థితి నెలకొంది.

కనీసం తాగునీటి సౌకర్యం కూడా లేదని రోగుల బంధువులతో పాటు సిబ్బంది సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రి మొత్తం ఒకే బాత్రూం ఉండడం అదికూడా అపరిశుభ్రంగా ఉండడంతో రోగులతో పాటు సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక రోగుల సహాయకుల పరిస్థితి చెప్పనక్కర్లేదు. స్టాఫ్‌నర్సులకు కేటా యించిన గది దారుణంగా ఉంది. వర్షం వచ్చిందంటే నర కం చూస్తున్నామని నైట్ డ్యూటీ చేసే సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో కరెంట్ పోతే ఆసుపత్రి బ యట కూర్చొని డ్యూటీ చేయాల్సిన దుస్థితినెలకొందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జాతీయరహదారిపై ఉండే ఆస్పత్రులను ఆదునీకరించి రోగులకు, రోడ్డుప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని చెబుతున్న పాలకులకు ఈ ఆస్పత్రి దుస్థితి కనిపించడం లేదా అని రోగుల బంధువులు ప్రశ్నిస్తున్నారు.

ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ ఆస్పత్రిని సందర్శించి రోగులతో పాటు అక్కడి సిబ్బంది పడుతున్న ఇబ్బందులను గమనించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

ఆసరా పింఛన్ల కోసం రాస్తారోకో

నవతెలంగాణ -ఆత్మకూర్



రాస్తారోకో చేస్తున్న అసరా పింఛన్ల లబ్ధిదారులు

పెండింగ్ ఆసరా పింఛన్లు ఇవ్వాలంటూ సోమవారం అమరచింతలో లబ్ధిదారులు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఏస్.అజయ్, రైతు సంఘం సహాయకార్యదర్శి బి.వెంకటేష్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎస్.రమేశ్, మాట్లాడుతూ జూలై, ఆగస్టు నెలల పింఛన్లు చెల్లించక పోవడంతో వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అన్ని రకాల పింఛన్లు రెట్టింపు చేసేందుకు ప్రభుత్వం వెంటనే బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెలలో 10వ తేదీలోపు అన్ని రకాల పింఛన్లు అందించాలని, ప్రతి నెల చివరన ఇవ్వడంతో వృద్ధులు , వికలాంగులు, ఒంటరి మహిళలు, చేనేత బీడీ కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏపీలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంబడి అన్ని రకాల పింఛన్లు రెట్టింపు చేశారని కానీ తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు కావస్తున్నా పెన్షన్లను పెంచడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే పెన్షన్లను పెంచడంతో పాటు పెండింగ్ పింఛన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఏం బుచ్చన్న, నవీన్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు శ్యాంసుందర్, మంగమ్మ, బుడ్డమ్మ, ప్రభుదాస్, సత్యన్న, కురుమూర్తి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజూ తగ్గని ఉధృతి

- సరళ సాగర్‌లో 4 ఉడ్స్, 2 సైఫన్లు ఓపెన్
- రామన్‌ప్పాడ్ ప్రాజెక్టు 6 గేట్లు ఎత్తివేత
- దిగువకు ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు
- పర్యవేక్షణ చేస్తున్న అధికారులు



రామన్‌పాడు ప్రాజెక్టు



సరళాసాగర్..

నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలంలో రెండో రోజూ వరద ఉధృతి కొనసాగింది. సరళసాగర్ ప్రాజెక్టు లో 4 ఉడ్స్, రెండు ప్రైమరీ సైఫన్ల నుంచి 15, 000 క్యూసెకుల నీరు దిగువన ఉన్న రామన్ పాడ్ జలా శయంలో చేరుతుంది. వరద ఉధృ తంగా ప్రవహిస్తుండటంతో మదనాపు రం కొత్తపల్లి మధ్యలోని మారెడ్‌పల్లి వాగు ఉప్పెనలా పారు తుంది. దీంతో ప్రధాన రహదారి గుండా రాక పోకలు నిలిచి పోయాయి. దూర ప్రాంతాలకు, అంత రాష్ట్రాలకు వెళ్లే వాహనాలు ఎక్కడిక్కడ నిలిచిపోయాయి. అధికారులు ఎప్పటికప్పుడు వాగులు,చెరువులు, ప్రాజెక్టులను పర్యవేక్షి స్తున్నారు. రామన్‌పాడ్ ప్రాజెక్టు 6 గేట్లను ఎత్తివేసి 45,000వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులు తున్నట్లు ఇరిగేషన్ జేఈ రనీల్ రెడ్డి తెలిపారు. అటు కొత్తకోట మండలం కానాయపల్లి శంకర సముద్రంలోని గేట్లను అధికారులు ఎత్తి వేయడం తో దంతనూర్ ఊక చెట్టు వాగుపై నీరు ఉధృతంగా పారుతుండతంతో రాకపోకలకు అం తరాయం ఏర్పడింది.

వర్షాలకు దెబ్బతిన్న రోడ్డు, కూలిన ఇండ్లు



పాన్‌గల్ మండలంలో కూలిన ఇల్లు

నవతెలంగాణ-పెబ్బేరు

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని చాలా గ్రామాల్లో రోడ్లు దెబ్బతినగా పాత ఇండ్లు కూలిపోయాయి. పంట పొలాల్లోకి నీరు చేరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. పెబ్బేరు మండలం రాంపురం గ్రామానికి చెందిన కోరి కురుమన్న ఇంటి గోడ సోమవారం కూలిపోయింది. విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు ఇంటిని పరిశీలించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఆదుకుంటామని తెలిపారు. పెబ్బేరు నుండి రాంపురం వెళ్లే బీటీ రోడ్డు కల్వర్టు వద్ద తెగిపోయింది. తెగిపోయిన రోడ్డును పంచాయతీరాజ్ శాఖ డీఈ శ్రీనివాసులు, ఏఈ కార్తీక్, కాంగ్రెస్ నాయకులు సహదేవుడు, సత్యనారాయణరెడ్డి, రంజిత్‌కుమార్, ఈశ్వర్ రెడ్డి, కృష్ణ, మొగులన్న, సురేష్, రామన్న తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్: మండలంలోని అన్నారం 2, బుసిరెడ్డి పల్లిలో 2, కొత్తపేట1, పాన్‌గల్1, రేమద్దుల 2, బుసిరెడ్డిపల్లి 2, చికెపల్లిలో ఒక ఇల్లు కూలి పోయినట్లు బాధితులు కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంకు సమాచారం ఇచ్చినట్లు కొత్తపేట గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి, చిక్కేపల్లి గ్రామానికి చెందిన నరసింహ తెలిపారు. ఇండ్లు కూలినా సంబంధిత మండల అధికారులు స్పందించక పోవడం వల్లే కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. కూలిన ఇండ్లపై సమగ్ర విచారణ జరిపించి ఆర్థిక సహాయం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఏం బాల్య నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కూలిన ఇండ్ల పరిశీలన

వనపర్తి : మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వనపర్తి పట్టణంలో కూలిపోయిన ఇండ్లను మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ సోమవారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు కూలిని వారిని అన్ని విధాలుగా ప్రభుత్వం తరపున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. బాధితురాలు బోయ సవరమ్మకు 5వేలు, బాలస్వామికి 5వేలు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ్‌చందర్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, నియోజకవర్గ సమన్వయకర్త లక్కా కుల సతీష్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరు మండలంలో..



వనపర్తి పట్టణంలో..

సీపీఐ(ఎం) మహిళా శాఖ కార్యదర్శిగా ఉమా

నవతెలంగాణ- వనపర్తి



సీపీఐ(ఎం) మహిళా శాఖ కార్యదర్శిగా ఉమా ఎన్నికయ్యారు. సీపీఎం పార్టీ మహిళాశాఖ మహాసభలను సోమవారం నిర్వహించారు. ఈ సమా వేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బార్, శాఖ గైడ్ లక్ష్మి హాజరయ్యారు. మహా సభలో పార్టీ నాయకత్వం శాఖ సభ్యులు శాఖ కార్యదర్శిగా ఉమాను ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు తెలిపారు. మహిళా శక్తిని మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తానన్నారు. మహిళా శాఖ మరింత బలోపేతమై సమా జంలోని పలు సమస్యల పైన దృష్టి సాదించాలన్నారు. ముఖ్యంగా పేదరికం, లింగ వివక్షత, బాలికల విద్యా తదితరాంశాలలో కీలక పోరాటాలు కొనసాగిం చాలని పార్టీ ఆదేశించిందన్నారు. కార్యక్రమంలో మహిళా శాఖ సభ్యులు సాయి లీల, కవిత, రేణుక, సుగుణమ్మ, సువర్ణ, ఎస్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగ ఉండాలి

నవతెలంగాణ- వీపనగండ్ల

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ అన్నారు. ఉమ్మడి మండలంలోని దగడపల్లి గ్రామంలో సోమవారం వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి జ్వర సర్వేను నిర్వహించి రక్త నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇంటింటికి తిరిగి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్ర మంలో ఏఎల్‌ఓ కేశవులు హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ- పెబ్బేరు

ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి ఆదేశానుసారం పెబ్బేరు మండల కేంద్రంతో పాటు మండలంలోని తోమాలపల్లి, భూన్యాదిపూర్, తిప్పాయపల్లి, యాపర్లతో పాటు పలు గ్రామాల్లో సోమవారం కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ సాగర్, వీరస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తెగిన భీమా కాలువ మరమ్మతు చేపట్టాలి

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని కల్వరాల, వీపనగండ్ల గ్రామాల మధ్య తెగిపోయిన భీమా కాలువ మరమ్మతు చేపట్టాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎత్తం మహేష్ డిమాండ్ చేశారు. వర్షానికి తెగిపోయిన భీమా కాలువను సోమవారం ఏఐవైఎఫ్ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భీమా అధికారుల నిర్లక్ష్యం వల్లే కాలువ తెగిపోయి రైతులకు నష్టం వాటిల్లిందన్నారు. గతం లో తెగిన కొద్ది కాల్వకు దూరంలోనే మళ్లీ తెగిపోయిందన్నారు. కాలువలో 15 కిలోమీటర్ల వరకు జమ్ము, పూడిక పేరుకు పోవడం వల్లే నీరు ముందుకు పోలేక కాల్వ తెగిపోయిందన్నారు.రైతులకు జరిగిన నష్టానికి భీమా అధికారులు బాధ్యత వహించాలన్నారు. తక్షణమే కాలువ మరమ్మతులు చేపట్టాలని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ సభ్యులు ఎత్తం విష్ణు, బాలయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాల నిరోధక చట్టం చేయాలి

- జేవీవీ రాష్ట్ర నాయకులు జితేందర్, మురళీధర్

నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్రంలో, దేశంలో మూఢనమ్మకాల నిరోధక చట్టాన్ని తీసుకు రావాల్సిన అవసరం ఎంతో ఉందని జేవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జితేందర్, నాయకులు శ్రీనివాసులు, డాక్టర్ మురళీధర్ అన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా నాలుగో మహాసభలు డాక్టర్ సి.వి.రామన్ స్కూల్లో రాములు ప్రాంగణంలో సోమవారం నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా డాక్టర్ మురళీధర్ , జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకవైపు విజ్ఞానం పెరుగుతున్నదని, మూఢనమ్మకాలు అదే వేగంతో పెరుగుతున్నాయన్నారు. సైన్స్ ఫలితాలు అందరికీ అందటం లేదన్నారు. దానివలన మూఢనమ్మకాలు పెరుగుతున్నాయని, చదువుతున్న చదువులో ఉన్న విజ్ఞానాన్ని మార్కుల కోసమే చూస్తున్నాం తప్ప, దాని ఆచరణలో పెట్టి ప్రయత్నం చేయట్లేదన్నారు. పాలకవర్గాలు కూడా చదువులో ఉన్న శాస్త్రీయ అంశాలను కొద్ది కొద్దిగా పక్కన పెడుతూ జ్యోతిష్యం లాంటి వాటిని విద్యలో చెప్పించాలని ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఈ రకమైన ప్రయత్నాలు ప్రజల్ని ఇంకా అజ్ఞానంలోకి నెట్టడం తప్ప ఇంకోటి కాదని వారు అన్నారు. మన రాష్ట్రంలో మూఢనమ్మకాల నిరోధక చట్టాన్ని చేయాలని, డ్రగ్స్ ను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బి నరేందర్, ప్రధాన కార్యదర్శిగా డి ప్రవీణ్ కుమార్, ట్రెజరర్‌గా పి.నాగేషు, ఉపాధ్యక్షులుగా ఎస్.నారాయణ, రఘు, రామన్ గౌడ్, ఆదాం, కార్యదర్శులుగా జ్యోతిర్మయి, శ్రీలత, రవి రాజారెడ్డి ఎన్నికయ్యారు.

నవతెలంగాణ

నాగర్‌కర్నూల్

మంగళవారం | సెప్టెంబర్ 03, 2024 | www.navatelangana.com

కొనసాగుతున్న కుటుంబ నిర్ధారణ సర్వే

నవతెలంగాణ- తెలకపల్లి

పంట రుణమాఫీలో భాగంగా మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కుటుంబ నిర్ధారణ సర్వేను సోమవారం మండల పరిధిలోని చిన్న ముద్దనూరు ,ఆలేరు రాకొండ , బొప్పల్లి తదితర గ్రామాలలో కొనసాగుతున్న సర్వేను నాగర్ కర్నూల్ జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ పరిశీలించారు ఈ సందర్భంగా వారు చిన్న ముద్దనూరు గ్రామంలో కుటుంబ నిర్ధారణ సర్వేను పరిశీలించి ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా పంటల క్షేత్ర స్థాయి పరిశీలన చేసి రైతులకు ఎ సూచనలిచ్చారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నర్మదా, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రావ్య గ్రామాల వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మహిళ డిగ్రీ గురుకుల కళాశాలని నాగర్ కర్నూల్ జిల్లాలో కొనసాగించాలి

తెలకపల్లి : నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన సాంఘిక సంక్షేమ డిగ్రీ గురుకుల కళాశాలను రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లోని అర అర కోర వసతులతో ఉన్న నూర్ ఇంజనీరింగ్ ప్రైవేట్ కళాశాల భవనంలో కొనసాగిస్తున్నారని వెంటనే నాగర్‌కర్నూల్ జిల్లాలో కొనసాగించాలని నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ సరైన వసతులు లేని నూర్ ఇంజనీరింగ్ ప్రైవేట్ కళాశాలలో చిన్నపాటి వర్షానికి నీరు మొత్తం విద్యార్థులు ఉండే తరగతి గదుల లోపలికి వెళ్తున్నాయని,దీనివల్ల విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిమ్మాజిపేట



ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. గత మూడు రోజుల నుంచి భారీ వర్షాలు పడడంతో తిమ్మాజిపేట, ఇప్పలపల్లి, మారేపల్లి, గోరిట, నేరెళ్లపల్లి గ్రామాలలో దెబ్బతిన్న చెరువులను అధికారులు నాయకులతో కలిసి పరిశీలించారు. నేరెళ్లపల్లి గ్రామంలో వర్షాలకు అలుగు పారుతుండడంతో జలాభి పూజలు నిర్వహించారు. అనంతరం నీట మునిగిన పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని అన్నారు.కార్యక్రమంలో తాసిల్దారు జేకే మోహన్, ఎంపీడీవో లక్ష్మీదేవి, మండల వ్యవసాయ అధికారి కమల్ పార్టీ అధ్యక్షులు వెంకట్ రామ్ రెడ్డి, నాయకులు దేవస్వామి, రవీందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, దానం బాలరాజు, దామోదర్ రెడ్డి, ముబారక్, నాగసాయిలు, చన్ రెడ్డితదితరులు వున్నారు.

వాగు పై బ్రిడ్జి నిర్మాణం కోసం యువకుల ఆందోళన

నవతెలంగాణ -కోడేరు



మండల కేంద్రంలోని పసుపుల చివర ఆనుకొని ఉన్న వాగు ఉధృతంగా ప్రవహించడంతో గత మూడు, నాలుగు రోజుల నుండి పెద్దకొత్తపల్లి టు కోడేరు, నాగర్ కర్నూల్ కి రాకపోకలు నిలిచి పోవడంతో యువకులు యువకులు వాగు నీటిలో నిలబడి ఆందోళన చేప ట్టారు. ఈసందర్భంగా గ్రామ యువకులు మాట్లాడుతూ గత 20 సంవ త్సరాల నుండి పాలిస్తున్న పాలకులే నేడు నియోజకవర్గాన్ని పాలించడం జరుగుతుంది. విషయంపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి తక్షణమే బ్రిడ్జి నిర్మాణానికి పనులు చేపట్టాలని కోరారు. లేనియెడల యువకులు ఆందోళనచేస్తామన్నారు.

నిర్వాసితుల ఇండ్లపై విరిగిపడ్డ కొండచరియలు

- తృటిలో తప్పిన ప్రాణాపాయం
- కొండచరియలు ఇండ్లపై పడకుండా రక్షణ కల్పించాలని

నిర్వాసితుల డిమాండ్

నవతెలంగాణ- బిజినేపల్లి

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వర్షాలకు అడ్డం దిడ్డంగా తొవ్వేసిన గుట్ట కొండచరియలు నిర్వాసితుల ఇండ్లపై విరిగిపడి మట్టి దిబ్బలు ఇంట్లోకి దూసుకొచ్చి తృటిలో ప్రాణాపాయం తప్పిందని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఆర్ అండ్ ఆర్ కాలనీవాసులు తెలిపిన వివరాల మేరకు పాలమూర్ రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా వట్టెం రిజర్వాయర్ నిర్మాణం కోసం భూమ లతో పాటు ఇండ్ల కోల్పోయిన నిర్వాసితులకు పునరావసం కోసం పక్కనే ఉన్న గుట్టను తోడేశారు. అనేకాన్పల్లి, అనేకాన్పల్లి తాండ, కారుకొండ తాండ, జీగుట్ట తాండకు చెందిన 466 మంది నిర్వాసితులకు 250 చదరపు గజాల చొప్పున ప్లాట్లు కేటాయించారు. జీగుట్ట తాండ, కారుకొండ తాం డల నిర్వాసితులు భారీ వర్షాల వస్తే కొండ చరియలు విరిగిపడుతాయని అప్పట్లోనే దయాందోళన వ్యక్తం చేసి తమ కేటాయించిన ప్లాట్లను వదిలేసి బిజినేపల్లి గ్రామం సమీపంలో పరిహారం నగదుతో ప్లాట్లు కొనుగోలు చేసుకొని ఇండ్లు కట్టుకొని వెళ్ళిపోయారు. అనేకాన్పల్లి తాండ, అనేకాన్పల్లి గ్రామానికి చెందిన నిర్వాసితులు మాత్రం పరిస్థితి లేక ప్రభుత్వం కేటాయించిన స్థలాల్లోనే ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వానలకు సోమవారం తెలవారు జామున కొండ చరియలు విరిగి పక్కనే ఉన్న గవిళ్ల వెంకటయ్య ఇంట్లోకి దూసుకెళ్ళాయి. చిన్నపిల్లలతో నిద్రిస్తున్న బాధితులు పెద్ద శబ్దానికి లేచి చూడగా ఇంట్లోకి మట్టి దిబ్బలు పడడంతో భయంతో బయటకు పరుగులు తీసినట్లు వాపోయారు. పక్కనే ఉన్న మరో బాధితుడి ఇంటిపై మట్టి గడ్డలు పడి బురదమయంగా మారింది. గుట్టకు వ రోవైపు ఉన్న మాజీ సర్పంచ్ ముదావత్ రమణి రాము నాయక్ ఇంటి పక్కన కొండచరియలు విరిగి రోడ్డుపై పడ్డాయి. అక్రమంగా మట్టిని తోడేసిన పాలమూర్ రంగారెడ్డి రిజర్వాయర్ పనులు చేస్తున్న గుత్తేదారులు గుట్ట చుట్టు రక్షణగా ప్రహరి నిర్మించి నిర్వాసితుల ప్రాణాలకు రక్షణ కల్పిం చాలని డిమాండ్ చేశారు లేదంటే అరకొరగా తోవ్వేసిన గుట్టను పూర్తిగా తొలగించి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చేయాలని కోరారు.

డాన్స్ మాస్టర్స్ సేవలు గణనీయమైనవి

నవతెలంగాణ- కందనూలు

విద్యార్థినీ విద్యార్థులలో, యువతి యువకులలో దాగివున్న నాట్య నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు కృషి చేస్తున్న డాన్స్ మాస్టర్స్ యొక్క కృషి అభినందనీయమని జాతీయ కళాకారులు పోలోజు సత్యం అన్నారు.ఈ నెల 2వ తేదీన సోమవారం రోజు ఒక ప్రైవేట్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా డాన్స్ మాస్టర్ అసోసియేషన్ సమావేశంలో గౌరవ అధ్యక్షుని హోదాలో మాట్లాడుతూ పల్లెల్లో పట్టణాలలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు, యువతకు శిక్షణ ఇస్తూ వారిలోని నాట్య నైపుణ్యాన్ని వెలికి తీసి ప్రదర్శనలు ఇపిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న డాన్స్ మాస్టర్ యొక్క కృషి శ్లాఘనీయమైనదన్నారు. జిల్లా స్థాయిలో సంఘం ఏర్పాటు చేసుకోవడమ అభినందనీయమని పోలోజు సత్యం అన్నారు.సమావేశంలో డాన్స్ మాస్టర్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు జి.మురళీధర్ రావు అధ్యక్ష కార్యదర్శులు భీముడు, రాజు విజయ్, నాగరాజు, భరత్, షెఫీ, నరసింహ, వెంకీ, రాము, రోజా, వెంకట్, యాదగిరి, బాలకృష్ణ, నరేంద్ర, శ్రావణి తదితర డాన్స్ మాస్టర్స్ పాల్గొన్నారు.

విష జ్వరాల నుంచి ప్రజలను రక్షించండి

కందనూలు : జిల్లాలో విష జ్వరాల నుంచి ప్రజల ఆరోగ్యాలను రక్షించాలని జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా బృందం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ జిల్లాలో విష జ్వరాల ప్రబలుతున్న వాటి నివారణ చర్యలు చేపట్టాలి రెండు మూడు నెలలుగా జిల్లా వ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాల మూలంగా ప్రజలు టైఫాయిడ్ చికెన్ గున్యా డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు డాక్టర్లు సిబ్బంది కొరత తీవ్రంగా ఉందన్నారు. ప్రతి ఇంటిలో ఒక్కరు జ్వరంతో అల్లాడుతున్న అంటూ వ్యాధుల బారిన పడి ప్రజారోగ్యాన్ని రక్షించడంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. అన్ని గ్రామాల్లో పరిశుద్ధ చర్యలు వేగవంతం చేసి దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా పి ఎస్ సెంటర్లో 24 గంటల వైద్యం అందేలా చూడాలని అన్ని గ్రామాల్లో వైద్యారోగ్య సిబ్బందిని పంపించి సంచార వైద్య బృందాల ద్వారా ప్రజలందరికీ వైద్యం మందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.వెంటనే పారిశుద్ధ్య నిధు లు కేటాయించి వ్యాధులు ప్రబలకుండా ఖాళీగా ఉన్న డాక్టర్ స్టాఫ్ నర్స్ పోస్టు లను వెంటనే భర్తీ చేయాలన్నారు అనంతరం డీఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చింత ఆంజ నేయులు ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు నందిపేట భాస్కర్ జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు వివిధ మండలాల అధ్యక్షులుకార్యదర్శిలు వెంకటయ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాహితనికే క్షణం క్షణం...

నవతెలంగాణ - తిమ్మాజిపేట



వైద్య సేవలో రాణించి రాజకీయ రంగంలో అరంగేట్రం చేసి తొలి ప్రయత్నంలోనే ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ రాజేష్ రెడ్డి వచ్చిన హామీ మేరకు వైద్య సేవలను మానుకొని నిరంతరం ప్రజాసేవలోనే గడపడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల కురిసిన వర్షాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులను చెరువులు కుంటలు వాగులు తెగిపోవడంతో పంట నష్టపరిహారం చోటు చేసుకున్నది.సోమవారం ఉదయం నుండి నియోజకవర్గంలోని మండలాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి అధికారులను ప్రజాప్రతితులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగిన ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు వెంటనే చెక్కులను పంపిణీ చేసేందుకు వాహనంలోనే కూర్చొని సేవలో మునిగితేలుతున్నారు.

ముంపు కుటుంబాలను ఆదుకుంటాం

- నెల రోజుల్లో ఆర్ అండ్ ఆర్ ద్వారా ఇండ్ల నిర్మాణాలు చేపడతాం,
- అనువైన స్థల ఎంపికకు ముంపు గ్రామాల నుండి ఐదు మందితో కమిటీ ఏర్పాటు చేస్తాం,
- నక్కల గండి ప్రాజెక్టు నీటిలో పడవలో ప్రయాణించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ,ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ లు



నవతెలంగాణ - అచ్చంపేట

నక్కలగండి ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న నక్కలగండి తండా, మర్లపాడు తండా, కేశ్య తండా, మన్నేవారి పల్లి గ్రామాల నిర్వాసితులకు రానున్న నెల రోజుల్లో ఆర్ అండర్ ఆర్ ద్వారా భూ సేకరణ చేసి ఇండ్లను నిర్మాణానికి అనుకూలమైన స్థలాన్ని ఎంపిక చేసి ఇండ్ల నిర్మాణం చేపడతామని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ లు ప్రజలకు హామీ ఇచ్చారు.సోమవారం అచ్చంపేట మండల పరిధిలోని మర్లపాడు తండా గ్రామాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఎమ్మెల్యే వంశీకృష్ణ తో కలిసి జెసిబి పై ప్రయాణించి గ్రామాన్ని సందర్శించి గ్రామ ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ముంపు గ్రామాల ప్రజల కోరిక మేరకు కల్వకుర్తి సమీపంలోని జెపి నగర్, తుక్కుగూడ, దేవరకొండ వచింతపల్లి వద్ద ప్రభుత్వ భూమిని గుర్తిస్తే ఎమ్మెల్యే గారితో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అక్కడ అందరికీ కావలసినంత ప్రభుత్వ స్థలం అందుబాటులో లేకుంటే అచ్చంపేట సమీపంలోని హాజీపూర్ వద్ద ఇదివరకే గురించిన స్థలంలో ఆర్ అండ్ ఆర్ ద్వారా పూర్తిస్థాయి నిర్మాణాలు చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ బాదావత్ సంతోష్ ముంపు గ్రామాల ప్రజలకు తెలిపారు. ఇక్కడే నివాసముంటు భూముల్లో సాగు చేస్తూ ప్రస్తుతం ముంపు ద్వారా నష్టం వాటిల్లిన పంటల వివరాలను సైతం రాష్ట్ర వ్యవనష్టపరిహాన్ని కార్యదర్శి కి నివేదించి అందుకు కావలసిన నష్టపరిహాన్ని గ్రామ ప్రజలకు అందేలా కృషి చేస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆర్ అండ్ ఆర్ క్రింద ఇండ్ల నిర్మాణంతోపాటు అన్ని వసతులతో కాలనీ ని నిర్మించి అందించేందుకు పూర్తిస్థాయిగా చర్యలు తీసుకుంటామని, కలెక్టర్ తెలిపారు.అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూడూ. రానున్న ఒక మాసం రోజుల్లోనే అనువైన స్థలంలో ఆర్ అండ్ ఆర్ ద్వారా అన్ని వసతులతో కూడిన ఇండ్లను నిర్మించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లతో మాట్లాడి వెంటనే అమలు అయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే నిర్వాసిత గ్రామాల ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం మన్నె వారి పల్లి గ్రామ సమీపంలో దేవరకొండ చిన్నంపేట మన్నె వారి పల్లి గ్రామాల రహదారిపై ఉధృతంగా ప్రవహిస్తున్న దుందుభి నదిని కలెక్టర్ పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి కావలసిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారుకార్యక్రమంలో అచ్చంపేట ఆర్డిఓ మాధవి, అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్, తహసీల్దార్ మురళీమోహన్, సీఐ రవీందర్, వివిధ శాఖల అధికారులు ముంపు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రసూల్ చెరువు మరమ్మతుకు పూర్తిస్థాయి చర్యలు

నవతెలంగాణ - బల్మూరు

మండల పరిధిలోని బిల్లకల్ గ్రామ సమీపాన ఉన్న నల్లమల ప్రాంత రసూల్ చెరువు మరమ్మతుకు పూర్తి స్థాయిలో ఎలాగైనా ప్రయత్నించాలని.. ఎమ్మెల్యే వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ బాదావత్ తో కలిసి పర్యటించారు. నల్లమల అటవీ ప్రాంతంలో ఎంతో చరిత్ర ఉన్న రసూల్ చెరువును పరిరక్షిస్తూ పర్యాటక రంగంగా అభివృద్ధి పరచాలని అత్యంత పురాత నమైన చరిత్ర గల రసూల్ చెరువు మరమ్మతులకు కావలసిన వ్యయ ప్రణాళికలను వెంటనే రూపొందించి ప్రారంభించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ లు ఇరిగేషన్, అటవీ శాఖల అధికారులకు ఆదేశించారు. బల్మూర్ మండలంలోని బిళ్ళకల్ గ్రామ పరిధిలోని నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఉన్న రసూల్ చెరువును సోమవారం జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి లతో కలిసి పరిశీలించారు. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల వల్ల రసూల్ చెరువు నిండుగా



అధికమైన నీరు అలుగు ద్వారా పారుతుంది. చెరువు పరిసరాలను కలెక్టర్ ,ఎమ్మెల్యే పరిశీలించారు. మరమ్మత్తులు చెరువు చుట్టూ ట్రెక్కింగ్ ఏర్పాట్లకు కావలసిన వ్యయ ప్రణాళికను రూపొందించాలని ఇరిగేషన్ ఏఈ రమేష్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెరువు మరమ్మత్తులు కావలసిన ప్రణాళికలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ...ఎంతో చరిత్ర గల రసూల్ చెరువును పరిరక్షిస్తూ పర్యాటక రంగంగా అభివృద్ధిపరిచేలా ప్రణాళికలు రూపొంది సంసిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట ఎఫ్డిఓ తిరుమలరావు, డి.ఎస్.పి శ్రీనివాస్, ఇరిగేషన్ ఏఈ రమేష్, బల్మూరు తహసిల్దార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం..రైతన్నకు నష్టం

- అకాల వర్షానికి నష్టపోయిన పంటలు
- పరిశీలించిన జిల్లా అధికారులు
- వర్షాలకు కూలిన మిద్దె
- వంగూరు పాఠశాల ఆవరణంలో వర్షం నీరు..




నవతెలంగాణ కొల్లాపూర్ రూరల్

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల పరిధిలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆయా గ్రామాలలో అనగా జవాయిపల్లి, యన్మన్ బెట్ల, ఎల్లూరు తదితర గ్రామాలలో పాత మిద్దెలు కూలిపోయాయి. ప్రభుత్వమే తమకు పక్క ఇల్లు నిర్మించి ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.

బిజినేపల్లి : మండలంలోని ఇటీవల కురిసిన భారీ వర్షానికి నష్టపోయిన వరి పత్తి పంటలను సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ మండల ఏవో నీతి రెడ్డి వెలుగొండ మంగనూరు లట్టుపల్లి పలు గ్రామాలలో వర్షానికి నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లట్టుపల్లిలో 35 నుంచి 40 ఎకరాల వరి పంట నష్టం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఏఈఓ రైతులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : రాష్ట్రవ్యాప్తంగా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సురక్షిత ప్రాంతాలలో జీవనం సాగించాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ప్రజలను కోరారు. సోమవారం తిమ్మాజీపేట మండల కేంద్రంలో అకాల వర్షాలకు నేలమట్టమైన ఇండ్లను పరిశీలించి బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో సత్తన్న, అజయ్, విజయ్, శివయ్య గృహాలను పరిశీలించి వెంటనే వారిని ఆదుకోవాలని తాహసిల్దారును ఆదేశించారు. అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వున్నారు.

వంగూరు :గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు నిండడంతో పాటు పంట పొలాలు నీటితో నిండి మునిగాయి. వంగూరు మండలంలోని ఉల్పర గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల వర్షపు నీరుతో పాఠశాల ఆవరణం నిండింది.



కూలిపోయిన ఇళ్లకు నష్టపరిహారం అందించాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ -కందనూలు

కూలిపోయిన ఇళ్లకు నష్టపరిహారం అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందికొండ గీత డిమాండ్ చేశారు. కురుస్తున్న భారీ వర్షాలకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని 11వ వార్డులో నివసిస్తున్న నసీం బేగం సాధికా బేగం, జహీర్ గల ఇల్లు వర్షానికి కూలిపోయింది.జిల్లా కేంద్రంలోని 11వ వార్డులో ఈ ఇండ్లను సీపీఐ(ఎం) జిల్లా నాయకత్వం పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందికొండ గీత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయని, ఇట్టి వర్షాలకు ఇండ్లు కూలి పోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు, వారికి తక్షణ పరిహారం అందించాల్సిన అధికారులు చుట్టపు చూపుగా వచ్చి పరిశీలించి వెళ్లిపోయారని ఆమె ఆరోపించారు. మరోకవైపు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో దాదాపు 5000 మంది సొంత గృహాలు లేక కిరాయి ఇళ్లలో నివసిస్తున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు ,సీపీఐ(ఎం) జిల్లా నాయకులు పొదిల రామయ్య, ఏ యాదయ్య ,సత్యనారాయణ,మధు, క్రాంతి పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల కేంద్రంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఎస్టి బాలుర వసతిగృహం వరద నీటిలో చిక్కుకుంది. విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) బృందం వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బి శివ వర్మ మాట్లాడుతూ గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎస్టీ బాలుర వసతిగృహం లోకి వరద నీరు వచ్చి చేరడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు లిఎండి సలీం, జల్లాపురం సురేందర్, బత్తిని రాజు, రమేష్ పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌కు ఘన నివాళి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

అనుక్షణం ప్రజా సంక్షేమం కోసం తపించి భవిష్యత్తు తరాలకు బంగారు భవిష్యత్తుకు అందించిన మహానుభావుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో అయన చేత్ర పటానికి పూలమాలలువేసి ఘన నివాళులు అర్పిం చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి నాయకులు దానం బాలరాజు, దేవస్వామి, భాస్కర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నాగసాయిలు,ముబారక్, దామోదర్ రెడ్డి వున్నారు.

వెల్దండ: ఉమ్మడి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వై ఎస్ ఆర్ చిత్రం పటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్ ,కాంగ్రెస్ నాయకులు తిరుపతిరెడ్డి ,కృష్ణ ముదిరాజ్ ,హమీద్



తిమ్మాజిపేటలో..

, తక్కల పల్లి శేఖర్,కడారి శ్రీనివాస్ యాదవ్ , కాడు రాం , రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : వంగూరు మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల మల్లేష్ ముందుకు వచ్చి 40 వేల రూపాయల విలువగల బెంచీలు మైక్ సెట్ పాఠశాలకు సాయం చేశారు. మల్లేష్ ముందుకు వచ్చి పాఠశాలకు సహాయం చేయడం పట్ల గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ భాస్కర్ ఎంఈఓ శంకర్ జీహెచ్ఎం మురళీమోహన్ నర్సిరెడ్డి తిరుపతిరెడ్డి హెచ్ఎం ఫిరోజ్ , ఉపాధ్యాయులు భాస్కర్ వివిధ సంఘాల నాయకులు చిన్నయ్య , రాజేందర్ , సాయి రమేష్, నాగభూషణం గ్రామస్తులు పాల్గొన్నారు.

బిజినేపల్లి :బిజినాపల్లి మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే, కూచుకుల రాజేశ్వర్ రెడ్డితో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేశారు. కార్యక్రమంలో,బంగారి పర్వతాలు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు,వాల్య నాయక్, ఆదివాసి రాష్ట్ర సెక్రెటరీ, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకటస్వామి, వట్టెం మాజీ డిప్యూటీ సర్పంచ్ అమృత రెడ్డి, బిజినాపల్లి మాజీ సర్పంచ్ గంగన మోని తిరుపతయ్య, తదితరులు ఉన్నారు.

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండల కేంద్రంలో సోమవారం ఐఎన్‌టిసి మండల అధ్యక్షులు మేకల రామచంద్రయ్య, స్థానిక బీసీ సెల్ అంతటి వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతగల శ్రీను, కదిరి జంగయ్య, చింతగళ్ల తిరుపతయ్య, ఆలూరు శ్రీను, శేఖర్ యాదవ్, రతన్ సింగ్, వావిరాల అచ్చారెడ్డి, మొగిలి జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరచాలి..

నవతెలంగాణ - ఊరుకొండ



ఊరుకొండ మండల కేంద్రం లోని శ్రీ వేంకట బాల్ రామయ్య ఉన్నత పాఠశాల విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు జిల్లా స్థాయిలో ట్రస్మా ప్రజ్ఞాన్ వికాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు - ఇంగ్లీష్ వ్యాస రచన, చిత్ర లేఖనం పోటీలో మన నాగర్ కర్నూల్ జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి కన్న తల్లిదండ్రులకు, విద్యను అభ్యసిస్తున్న పాఠశాలకు, మండలానికి, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని పాఠశాల కరస్పాండెంట్ సామల బాల్ రాజు అన్నారు. సోమవారం ఊరుకొండ మండల కేంద్రంలోని శ్రీ వేంకట బాలరామయ్య ఉన్నత పాఠశాల విద్యార్థులలో ఏర్పాటుచేసిన అభినందన సమావేశంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు జి.మణికంఠ (తెలుగు వ్యాస రచన, డి.జశ్వంత్ రాయ్ (తెలుగువ్యాస రచన.2, ఎ.రిక్విత ఇంగ్లీష్ వ్యాస రచన-2, వైష్ణవి చిత్ర లేఖనం పోటీలకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన తమ పాఠశాల విద్యార్థులకు సెప్టెంబర్ 4న స్వామి చినజీయర్ గారి చేతుల మీదుగా నగదు బహుమతి మరియు సర్టిఫికెట్ అందజేయబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జార్జ్ మాట్లాడుతూ.. విద్యార్థులు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రామ్ పెరుమాండ్ల మరియు ఉపాధ్యాయ బృందం, మండల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

ఘనంగా ఊర పోచమ్మకు బోనాలు

నవతెలంగాణ - బల్మూరు



మండల కేంద్రం బలమూరులో ఊర పోచమ్మకు ఘనంగా బోనాలను సమర్పించుకున్నారు.బోనాలు కార్యక్రమాన్ని ఎంతో ఉత్సా హంగా పండుగ ను జరుపుకున్నారు. ప్రశాం తంగా బోనాలు కార్యక్రమాన్ని నిర్వహిం చుకునేందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు స్థల పరిశీలన

నవతెలంగాణ- పెంట్లవెల్లి



గోపులాపూర్ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కోసం మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం నాడు కొల్లాపూర్ ఆర్డిఓ నాగరాజు, పెంట్లవెల్లి ఎమ్మార్వో ప్రభాకర్ సంబంధిత స్థలాన్ని పరిశీలించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ 147 సర్వే నెంబర్లో 20 ఎకరాల ప్రభుత్వ స్థలంలో గురుకుల పాఠశాలల ఏర్పాటుకు సన్న హాలు జరుగుతున్నాయని అందులో భాగంగానే సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదికను అందిస్తామని ఇందుకు అనుగుణంగా గోపులాపురం గ్రామంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేయాలని ఆలోచనతోనే స్థల పరిశీలన చేస్తున్నట్టు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్ఓ ప్రభాకర్, సర్వేయర్లు, ఓ ఎస్ డి రమేష్ రెడ్డి , పసుపుల నర్సింహ, మండలం వైస్ ఎంపీపీ భీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాలువారి కనువిందు చేస్తున్న డిండి డ్యామ్ దృశ్యాలు



నవతెలంగాణ-ఉప్పునుంతల

రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ ప్రాంతం నుండి దుందుభి నదికి ఉధృతంగా ప్రవహిస్తూ డిండి ప్రాజెక్టులోకి చేరిన వరద నీటి ప్రవాహానికి డిండి డ్యామ్ జాలువారి చూపరులను కనువిందు చేస్తుంది.దింతో స్థానికులు పరిసరప్రాంత ప్రజలు వచ్చి అక్కడ ఎంజాయ్ చేస్తున్నారు.అలుగు ఉధృతంగా ప్రవహిస్తు మండల పరిధిలోని కుడి వైపు వాగులు అలుగులు ఎగిసిపడుతూ నాగార్జునసాగర్ వైపు పరుగులు తీస్తుంది.స్థానికులు చేపల వేటలో నిమగ్నమయ్యారు. డేంజర్ ప్రాంతాల్లో డ్యామ్ చుట్టూ పోలీసులు పహారా కాస్తూ జాగ్రత్తలు వహిస్తున్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ - కోడేరు

మండలంలోని పలు గ్రామాల్లో భారీ వర్షాల నేపథ్యంలో చాలా చోట్ల పంట పొలాలు నీట మునిగి నేలకోతకుగురయ్యాయి.సోమవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి వి సుబ్బయ్య యాదవ్ రైతుల పొలాల వెంబడి వెళ్తూ సందర్శించారు. రేకులపల్లి గ్రామ శివారులో వరి నాటుకున్న రైతులు అత్యధికంగా వర్షాలు కురవడం వల్ల వరదలు వచ్చి వరి నాట్లు వరదల్లో కొట్టుకపోవడం జరిగిందన్నారు. పంటలు కోల్పోయిన రైతులకు ధైర్యం ఇస్తూ నాగర్ కర్నూలు జిల్లా ప్రభుత్వ ఉన్నతాధికారులు రైతుల పంట పొలాలను పరిశీలించి నష్టపరిహారం అందించాలన్నారు.

కూలిపోయిన ఇండ్లకు నష్టపరిహారం చెల్లించాలి :సీపీఐ(ఎం)

నవతెలంగాణ- కందనూలు



భారీ వర్షాలతో పాత ఇల్లు కూలిపోయాయని పేద ప్రజలు నిరాశ్రయులుగా మారారని వారికి నష్ట పరిహారం చెల్లించి వెంటనే నూతన ఇండ్ల ను మంజూరు చేయా లని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో తహ సిల్దార్ కి వినతి పత్రం సమర్పించారు.కూలిపోయిన ఇండ్లకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారుకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మల్లికార్జున్, రాహుల్, కురుమయ్య, మద్దిలేటి, బంగారయ్య పాల్గొన్నారు

వర్షానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై

నవతెలంగాణ -బిజినేపల్లి



మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నాగ శేఖర్ రెడ్డి అన్నారు. ప్రధానంగా పాతబడ్డ ఇళ్లలో ఉండకుండా సురక్షిత ప్రాంతాలలో కి వెళ్లాలని ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడుతున్న తరుణంలో చెట్ల కింద ఉండరాదన్నారు. అదేవిధంగా విద్యుత్ స్తంభాలు దగ్గర ఉండరాదని రోడ్డుపై ఎక్కువ నీరు ప్రవహిస్తున్న ప్రాంతంలో వాహనదారులు జాగ్రత్తగా గమనించి ప్రయాణం చేయాలన్నారు.

వర్షాలతో పంటలు నష్టపోయిన..

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ - నారాయణపేట

గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో జొన్న, వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, దీంతో రైతులకు అపారమైన నష్టం వాటిల్లిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్‌రామ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దస్తప్ప ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నారాయణపేట మండలపరిధిలోని కోటకొండ గ్రామంలో నష్టపోయిన పంట లను పరిశీలించారు. రైతులతో పంట నష్టపరిహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. చేతికొచ్చిన జొన్న పంట ఎడతెరిపి లేని వర్షాలతో నేలమట్టమైందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. గ్రామంలోని అంగడెల్లి దస్తప్ప సూతరి నారా యణ, జొన్న పొలమును, దస్తగిరి నర్సింలు వరి పంటలు పరిశీలించారు. అధిక వర్షంలో చెరువు అలుగు పాటు పెద్ద ఎత్తున రావడంతో వరి నాటు మొత్తం కొట్టుకొని పోయిందని వాపోయారు. కలెక్టర్ స్పందించి నష్టపోయిన రైతులనకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప , నాయకులు అంగడి బాలకృష్ణ , మూడిండ్ల దినాకర్, రైతులు పాల్గొన్నారు.

విష జ్వరాల నుంచి రక్షించండి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్

నవతెలంగాణ - నారాయణపేట



జిల్లాలో విష జ్వరాల నుంచి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని, జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లాలో విష జ్వరాలు ప్రబలుతున్న వాటి నివారణ చర్యలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు టైఫాయిడ్, డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు డాక్టర్ల సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, గ్రామాలలో విషజ్వరాల వ్యాధుల బారిన పడిన ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు వేగవంతం చేసి దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. పీఎస్ సెంటర్లో 24 గంటల వైద్యం అందేలా చూడా లని, అన్ని గ్రామాల్లో వైద్యారోగ్య సిబ్బందిని పంపించి సంచార వైద్య బృందాల ద్వారా ప్రజలందరికీ వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వెంటనే పారిశుద్ధ్య నిధులు కేటాయించి వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. జిల్లా ఆసుపత్రి మరియు మండలకేంద్రాల్లో ఖాళీగా ఉన్న డాక్టర్, స్టాఫ్ నర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల పీఎస్ సెంటర్లో డెంగ్యూ ,మలేరియా నిర్ధారణ కిట్లను ఏర్పాటు చేసి అక్కడే వైద్యం అందించాలని అన్నారు. జిల్లాలో కలెక్టర్, జిల్లా వైద్యఅధికారులు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు తనఖీ చేసి తగుచర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.అనంతరం వివిధ సమస్య లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా డీఎం హెచ్ఓ ప్రోగ్రామ్ అధికారికి సమ ర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు హన్మ ంతు, బాలక్రిష్ణ, ప్రకాష్, మల్లేష్, సుదర్శన్, గోవిండ్, నర్సిములు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ కుటుంబాన్ని ఆదుకోవాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్
- జక్లేర్ అంతర్ రాష్ట్ర రహదారిపై ఆశ వర్కర్ల రాస్తారోకో



నవతెలంగాణ - మక్తల్

ఆశా వర్కర్ లక్ష్మీ కుటుంబాన్ని ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ డిమాండ్ చేశారు. సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల ఇరవై ఒకటి తేదీన రోజువారీ డ్యూటీ నిర్వహించి రాత్రి 11:30 గంటల వరకు రికార్డ్స్ రాసే పనిలో ఉండి కళ్లు తిరిగి పడిపోగా ఆశావర్కర్ లక్ష్మిని కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారన్నారు. ఏమాత్రం మాట్లాడలేని పరిస్థితి ఉన్నందున పరిస్థితి తీవ్రతను గమనించి హైదరాబాదులో ప్రైవేట్ ఆస్పత్రి వారం పాటు ఉండి దాదాపు ఎనిమిది లక్షలు ఖర్చు పెట్టుకుని చూయించుకున్నారని తెలిపారు. డబ్బులు ఖర్చు పెట్టుకోలేని స్థితిలో చివరి మూడు రోజులు గాంధీ ఆసుపత్రిలో అడ్మిట్ కావడం జరిగిందని, ఆరోగ్య పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందిందని తెలిపారు. ఈ సందర్భంగా అంత్యక్రియలకు హాజరైన ఆశా వర్కర్లు లక్ష్మి కుటుంబాన్ని ఆదుకోవాలని రాస్తారోకో నిర్వహించినట్లు తెలిపారు. లక్ష్మి కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరిని ఆశా వర్కర్ గా ఎంపిక చేయాలని, అంత్యక్రియలకు రూ. 50 వేల చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ కర్ని పీహెచ్‌సీ కమిటీ అధ్యక్షురాలు గోవిందమ్మ ఇందిరమ్మ, యశోద, అమీనా బేగం, అనిత, నాగమ్మ, సుజాత, లక్ష్మి, అనురాధ, వెంకటమ్మ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే బ్రిడ్జీ పరిశీలన



నవతెలంగాణ - మరికల్

కురుస్తున్న భారీ వర్షాలకు ఇబ్రహీంపట్నం రైల్వే బ్రిడ్జీ దగ్గర వర్షపు నీరు ప్రవాహం వెళుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ఎంపీడీవోలు సూచించారు. సోమవారం వారు రైల్వే బ్రిడ్జీని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షం తగ్గిన తర్వాత బ్రిడ్జీ క్రింద నిలువ నీటిని బయటికి వెళ్లే సొల్యూషన్ చేస్తామని గ్రామ ప్రజలకు భరోసా కల్పించారు. కాలువలు చెరువుల దగ్గరకి ఎవరు వెళ్లరాదని, అలుగులు పారుతున్న రోడ్లపై చెరువుల వద్ద గ్రామ పంచాయతీ సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ప్రజలు, వాహనదారులు బయటికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంచాయతీ సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తారని తెలిపారు.

కాలువలో మహిళ మృతి

నవతెలంగాణ - మక్తల్



కాలువలో జారిపడి ఓ మహిళా మృతి చెందిన సంఘటన మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. యాదమ్మ (54) ఖానాపూర్ గ్రామ శివారులో ఉన్న పొలానికి వెళ్ళొస్తానని చెప్పి పొలానికి బయలు దేరగా కాలుజారి లోతైన గుంతలో పడి మృతి చెందింది. కూతురు చంద్రకళ ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి పేర్కొన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు.

యాంకి చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే

నవ తెలంగాణ - నర్వ



వరుసగా కురుస్తున్న వర్షాలతో నర్వ మండలంలోని ఆయా గ్రామాలలో చెరువులు మత్తడి పోస్తున్నాయి. మండలంలోని రాయికోడు, రాజు, కొత్త పల్లి, కల్వాల్, సిపూర్, పెద్ద కడుమూర్ తో పాటు లంకాల, రాంపూర్ గ్రామాల చెరువులు మత్తడి పోస్తుండడంతో యాంకి చెరువులోకి వరద నీరు భారీగా చేరింది. సోమవారం ఉదయం నుంచి మత్తడి పోస్తుండడంతో నర్వ ఆత్మకూర్ ప్రధాన రహదారి కావడంతో ఉండడంతో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చెరువును సందర్శించారు. రాబోయే రెండు రోజులు భారీ స్థాయిలో వర్షాలు పడే అవకాశం ఉండడంతో చెరువు మత్తడి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నందున ఏ విధమైన నష్టం జరుగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

సివిల్ ఫిర్యాదులను కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలి

- ఎస్పీ యోగేష్ గౌతమ్

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుంచి మొత్తం 06 ఫిర్యాదులను స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐ, ఎస్ఐలకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు సూచించారు. భూములకు సంబంధించి గొడవలు పెట్టుకోరాదని, అందరూ సామరస్యంగా మాట్లాడుకొని పరిష్కరిం చుకోవాలని సూచించారు. అధికారులు బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని , వాటిని వెంటనే పరిష్క రించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారాన్ని బాధితులకు తప్పకుండా తెలపాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కా రానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని అన్నారు. పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు పెరుగుతు న్నాయని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

జిల్లాలో 30, 30 (ఎ) పోలీసు యాక్ట్ అమలు ..

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజులు సెప్టెంబర్ 30 వరకు జిల్లా వ్యాప్తం గా 30,30 (ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని ఎస్పీ యోగేష్ గౌతమ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు అధికారులకు ముందస్తు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిదులు, వివిధ సంఘాలు ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని సూచించారు. ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రజా ధనానికి, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని ఎస్పీ కోరారు. ఎలాంటి అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- ఇన్‌చార్జీ వైద్యాధికారి భవానీ

నవ తెలంగాణ - ఊట్కూర్



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇన్‌చార్జీ వైద్యాధికారి భవానీ సూచించారు. సోమవారం మండలంలోని పగిడి మారి గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ వచ్చిన ఇంటిలో చుట్టుపక్కల 54 ఇండ్లలో పైరెత్రం స్ప్రే ఏ ఎల్ ఓ హౌస్ టు హౌస్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అపరిశుభ్ర పరిసరాలు వ్యాధులు ప్రబలడానికి మార్గాలని పరిసరాల పరిశుభ్రత ప్రతి వారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా చేయటం వల్ల దోమ కాటు నుంచి నివారణ చేయవచ్చని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సౌభాగ్య లక్ష్మి జిల్లా మలేరియా ఇన్చార్జ్ అధికారి డాక్టర్ రాఘవేందర్ రెడ్డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయిరాం ఆదేశిల మేరకు మండలంలోని పగిడి మారి గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ వచ్చిన ఇంటిలో చుట్టుపక్కల 54 ఇండ్లలో పైరెత్రం స్ప్రే ఏ ఎల్ ఓ హౌస్ టు హౌస్ సర్వే నిర్వహించారు. ఫ్రీ చేయడానికి జిల్లాలోని రాపిడ్ రెస్పాన్స్ టీం పర్యవేక్షణ శంకర్ ఆరోగ్య కార్యకర్తలు బుఖేష్ చంద్రశేఖర్ పాల్గొని స్ప్రే చేశారు. ఓపెన్ బ్రి డింగ్ ప్లేసె స్ తయారు చేసి నీటిలో చల్లారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి విజయ్ కుమార్, పర్యవేక్షకులు నరసింహులు , గ్రామపంచాయతీ కార్యదర్శి ఆసిఫా బేగం, ఆరోగ్య కార్యకర్త సుజాత , ఆశా కార్యకర్త పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



కృష్ణానది జాలాలతో శివునికి అభిషేకం

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని బిజ్వా ర్ గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా పడమటి ఆంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో నెల రోజులు పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో భజనలు చేశారు. ఈ మాసం చివరి శనివారం ఆంజనేయ స్వామి కి , చివరి సోమవారం శివునికి కృష్ణానది జలాలు తెచ్చి జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భజన మండలి అధ్యక్షులు దోరోళ్ళ కృష్ణయ్య మాట్లాడుతూ లోకకల్యాణం గ్రామంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, పంటలు బాగా పండాలని స్వామి వారికి ఈ కార్యక్రమాలు చేస్తున్నా మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూజారులు నర్సింహా చారి, కమ్మరి ఆంజనే యులు , భజన మండలి సభ్యులు హెచ్.నర్సింహా, నాగి రెడ్డి, వెంకప్ప గౌడ్, బ్రమ్మయ్య, బాలరాజు గౌడ్, రాజమూరి, వెంకటప్ప, శ్రీనివాస్, శివ రెడ్డి, రామాంజనేయులు, అశోక్, మారుతి, రామలింగం గౌడ్, ఆంజనేయులు, కుర్మప్ప, వడెప్ప, దత్తప్ప, హన్మంతు, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

వాస్తవాలను విశ్లేషిస్తే బెధిరిస్తారా..?

నవ తెలంగాణ - అలంపూర్

వాస్తవాలను విశ్లేషించిన మాజీ ఎమ్మెల్సీ కె నాగేశ్వర్‌ను ఈటల రాజేందర్ అనుచరులు బెధిరిస్తారా అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు విమర్శించారు. ప్రముఖ రాజకీయ సామాజిక విశ్లేషకులు మేధావి ప్రొఫెసర్ కె నాగేశ్వర్ పై మల్కాజ్గిరి ఎంపీ,బీజేపీ నాయకుడు ఈటల రాజేందర్ అనుచరులు వరుసగా ఫోన్లు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, తక్షణమే ఆ బెదిరింపు చర్యలు మానుకోవాలని పోలీస్ ఉన్నత అధికారులు నాగేశ్వర్ కు రక్షణ కల్పిస్తూ బెదిరింపులకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం ఆ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రేపల్లె దేవదాసు, జి రాజు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో జరుగుతున్న పరిణా మాలను రోజువారీగా విశ్లేషిస్తూ ప్రజలకు వాస్తవాలను తెలియజేస్తున్న ప్రొఫెసర్ నాగేశ్వర్ పై మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అనుచరులు ఫోన్ ద్వారా బెధిరింపులకు పాల్పడటం అప్రజాస్వామిక చర్య అని అన్నారు. ఆయన వ్యాఖ్యానించిన దాంట్లో వాస్తవాలు కాదని భావిస్తే ఈటల రాజేందర్ ప్రెస్ మీట్ ద్వారా లేదా మరో వీడియో మాట్లాడి తన అభిప్రాయాలు తెలియజేసుకునే హక్కు ఉందన్నారు. కానీ హైడ్రా ద్వారా జరుగుతున్న పరిస్థితులను విశదీకరించినందుకు సీఎం రేవంత్ రెడ్డిని సమర్థించాడని, ఈటల రాజేందర్ వ్యాఖ్యానించడం సరికాదని అన్నారు. బిజెపి పార్టీకి హైడ్రా విష యంలో స్పష్టమైన విధానం ఉందా అని ప్రశ్నించారు. ఈటెల రాజేందర్ వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం హైడ్రాను వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బావ ప్రకటన స్వేచ్ఛను సైతం హరించే బీజేపీ, ఆర్ఎస్ఎస్ నియంత పోకడలు ప్రజా స్వామ్య దేశంలో చెల్లవన్నారు. నాగేశ్వర్ పై చౌకబారు విమర్శలు చేసే దానికంటే మీరు భావించే వాస్తవాలను ప్రజల ముందు పెట్టాలని కోరారు. మేధావులను, రాజకీయ విశ్లేషకులను ఫోన్ల ద్వారా బెదిరించడం బిజెపి రాజకీయ దివాలా కోరుతనానికి నిదర్శనమని అన్నారు ఈటెల రాజేందర్ తక్షణమే క్షమాపణ చెప్పాలని, రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, బావ ప్రకటన స్వేచ్ఛకు బంగం కలిగించవద్దని పేర్కొన్నారు.

నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - నారాయణపేట



జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్ లో గల బారంబావి దగ్గర నీలకంఠేశ్వరస్వామి దేవాలయంలో కురిహిని శెట్టి జాంద్ర సమాజం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసం చివరి సోమవారం నిర్వహించే పూజా కార్యక్రమాలు మాదిరిగా ఈ సంవత్సరం ఆదివారం రాత్రి జాగరణ భజన పూజ కార్యక్రమాలు శ్రావణమాసపు సోమవారం ముగింపు ఉత్సవాలలో భాగంగా ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం రుద్రాభిషేకం, బిల్వార్చన, మహా మంగళ హారతి, ఆరాధనోత్సవం సమస్త జాంద్ర కుల బంధువులు భక్తులు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్ర మం కురిహిన శెట్టి జాంద్ర సమాజం ప్రధాన కార్య దర్శి బందిగి బాలరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమస్త జాంద్ర కుల బంధువులు భక్తులు పాల్గొన్నారు. బాహార్ పేట వీధిలో వెలసిన నీల కంటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రాత్రి స్వామివారి ఆలయంలో భక్తులు ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం ఉదయం ప్రతి సంవత్సరం శ్రావణమాసం చివరి సోమవారం నిర్వహించే పూజా కార్యక్రమాల మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఆలయం నుండి నంది కాటుకలను పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకొని వెళ్లారు. అనంతరం ఆలయానికి చేరుకుని భక్తులు స్వామి వారికి తీపి వంటలు నైవేద్యాలుగా సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను సమర్పించారు. ఈ కార్యక్రమం కురిహిన శెట్టి జాంద్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాహార్ పేట, నారాయణపేట పట్టణ ప్రజలు, భక్తులు మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి కృపకు పాత్రులయ్యారు.

వైఎస్ఆర్‌కు ఘన నివాళి



నవతెలంగాణ - మక్తల్

స్వర్గీయ నాయకులు, జనహృదయ నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు డా. వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ వర్ధంతి సందర్భంగా మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, ముఖ్య నాయకులు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి చేసిన కృషినీ, అధికారంలో కూడా ఆత్మీయత ఉండాలని.. కార్యకర్త కష్టంలో నాయకుడు అండగా నిలవాలని.. ప్రజాసంక్షేమమే విధానంగా ప్రభుత్వ నడవాలని ఆకాంక్షించారు. సరికొత్త పాలనను పరిచియం చేసి, అనేక ప్రజాసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అదేవిధంగా వారు తీసుకువచ్చిన కొన్ని పథకాలు ఈ దేశానికే ఎంతో స్ఫూర్తి దాయకం అని అన్నారు. ఆయన హయంలో ప్రారంభమైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ నేటికీ కొనసాగుతోందన్నారు. అమరచింత మండలంలోని తుక్యా నాయక్ తండాకు చెందిన సవరమ్మకి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.28,500ల చెక్కును స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అందజేశారు. ఈ కార్యక్రమంలో రవి కుమార్, గణేష్ , నూరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



ఎర్రవల్లి చౌరస్తాలో

నవ తెలంగాణ - ఇటిక్యాల

ఎర్రవల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ దిగువంత ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, తాలూకా యువజన అధ్యక్షులు, ఎర్రవల్లి గ్రామమాజీ సర్పంచ్ జోగుల రవి మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరకాలం చెరగని సంతకం చేసిన గొప్ప నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి, పేద ప్రజల గుండెచప్పుడు సంక్షేమ అభివృద్ధికి చిరునామా ఆయన లేని లోటు ఎన్నటికీ తీర్చలేనిదని, భౌతికంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి మన మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో చిరకాలం జీవించే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రుక్మానందరెడ్డి, సెల్ షాప్ మద్దిలేటి, పెద్దలక్ష్మన్న, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్, ఆదాము, ఉమాపతి నాయుడు, ప్రభుదాస్, నారాయణ, యువరాజు, రవి, రాంప్రసాద్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ సంధ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్ల పట్టివేత

నవతెలంగాణ - మరికల్

అక్రమంగా తరలిస్తున్న గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నట్లు మరికల్ ఎస్ఐ మురళీ తెలిపారు. సోమవారం మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహబూబ్‌నగర్ నుంచి చిత్తనూర్ వెళ్తున్న కారులో అక్రమంగా ప్రభుత్వ నిషేధిత అంబర్ జార్ధ, గుట్కా ప్యాకెట్లను తీసుకెళ్తుండగా పెద్ద చింతకుంట గ్రామ శివారులో పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్, మరికల్ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకొని విచారించగా ఏల్లూరు నూతన్, తండ్రి సత్యనారాయణ అను వ్యక్తి అట్టి గుట్కాల విలువ రూ. 98,505/- రూ. ఉంటుందని మరికల్ పోలీస్ స్టేషన్ కు తరలించి ఎల్లూరి నూతన్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



ఆలయంలో అన్నదానం



నవతెలంగాణ - గట్టు

అమావాస్య సందర్భంగా సోమవారం మండలంలోని మాచర్ల గ్రామంలో లక్ష్మీ చెన్నకే శవ స్వామి ఆలయంలో గ్రామ ఆర్ఎంపీ డాక్టర్ల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఉదయం 5 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్లు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు , యువకులు తదితరులు పాల్గొన్నారు.

అడ్మిషన్ల గడువు పొడగింపు

నవతెలంగాణ - నారాయణపేట

డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం లో 1 ,2 అండ్ 3వ సంలో చేరేందుకు సెప్టెంబర్ 30 వరకు గడువు పొడిగించినట్లు చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల లర్నర్ సపోర్ట్ సెంటర్ సమన్వయకర్త భాస్కర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫస్ట్ ఇయర్ అడ్మిషన్ పొందాలనుకున్న విద్యార్థులు లెర్నర్ సపోర్ట్ సెంటర్‌ని సంప్రదించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
మంగళవారం | సెప్టెంబర్ 03, 2024 | www.navatelangana.com

సమస్యలు పరిష్కరించడంలో..
రాష్ట్ర ప్రభుత్వం విఫలం

- బీఆర్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల
జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రధానంగా గద్వాల జిల్లా కేంద్రం నుంచి అయిజ మండలంకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలు ఏర్పడి ప్రజలకు చాలా కాలం నుంచి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. అయిజ మండల కేంద్రం నుంచి పులికల్లు రోడ్డును పూర్తి చేయాలని, సింధనూర్ పోయే రహదారిలో ఉత్తనూర్ దగ్గర కల్వర్టును, తొత్తి నోని దొడ్డి దగ్గర కూడా కల్వటును నిర్మించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని అన్నారు. నడిగడ్డలో అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించాలని, పంట నష్టపోయిన రైతుకు ఎకరానికి రూ.30000 రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలోని విద్యా వ్యవస్థ పై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. జిల్లాలోని గురుకుల పాఠశాలలు, సాంఘిక సంక్షేమ బీసీ, ఎస్సీ వసతి గృహంలో పలు సమస్యలతో విద్యార్థులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించిందన్నారు. వసతి గృహాల్లో టాయిలెట్స్ బాత్రూమ్స్ పరిశుభ్రంగా లేకపోవడంతో వసతి గృహంలో ఉన్న బాత్రూమ్ టాయి లెట్లను కూడా వినియోగించలేని పరిస్థితి ఉంది... విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. తక్షణమే వసతి గృహంలో కిటికీలకు జాలీలను ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రంలోని విద్యాలయాల మండల కేంద్రాల్లో ఉన్న విద్యాలయాలకు విద్యార్థులు రావడానికి రవాణా సౌకర్యం కల్పించే విధంగా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఓపీ వివరాలు నమోదు చేయాలి

- ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సంధ్యా కిరణ్మయి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల
దవఖానకొచ్చే వారి ఓపీ నమోదు చేయాలని ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సంధ్యా కిరణ్మయి తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రాంనగర్‌లో ఉన్న బస్తీ దవాఖాన, ఆర్బన్ హెల్త్ సెంటర్‌ను ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జె సంధ్యా కిరణ్మయి పలు రికార్డులను పరిశీలించారు. బస్తీ దవాఖానకు వచ్చే 30 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి ఓపి రికార్డులో బీపీ, షుగర్ పారామీటర్స్ నమోదు, బీపీ షుగర్ ఉన్నవారికి, పరీక్షల అనంతరం మందులు పంపిణీ చేసి ఆన్‌లైన్ చేయాలని సూచించారు. అదేవిధంగా భారీ వర్షాల కారణంగా, ఫీవర్ సర్వే జరుగుతున్న కారణంగా ఫీవర్ కేసులకు ట్రీట్మెంట్ ఇవ్వాలని సూచించారు. అర్బన్ హెల్త్ సెంటర్ రాంనగర్ సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు, హెల్త్ ప్రోగ్రాం పై అవగాహన కల్పించారు. ప్రతిరోజు ఆశా కార్యకర్తలు ఇంటింటి ఫీవర్ సర్వే చేసి ఫీవర్ ఉన్నవారికి బస్తీ దవాఖానకి పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రాధిక, జిల్లా ఎన్‌సీడీ కోఆర్డినేటర్ శ్యాసుందర్, సీఓ హనుమంతు, ఏఎన్ఎంలు మార్గమ్మ, సువర్ణ, వివిధ వార్డుల ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల
ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు అంటూ రోగాలు ప్రబలకుండా విష జ్వరాలు విస్తరించకుండా జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దేవదాసు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. సోమవారం హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని కోరుతూ జోగులాంబ గద్వాల జిల్లా డీఎంహెచ్ఓ సిద్ధప్పకు వినతి పత్రం అందజేశారు. జిల్లాలో గత పది రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ లాంటి రోగాల బారిన ప్రజలు పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా ఆసుపత్రిలో మండల కేంద్రాల్లో ఉన్న పీహెచ్‌సీ సెంటర్లలో డాక్టర్ల స్టాఫ్ నర్సుల పోస్టులను భర్తీ చేయాలని, డాక్టర్ల మందుల కొరత లేకుండా చూడాలని, 24 గంటలు ఆసుపత్రిలో డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో డెంగ్యూ నిర్ధారణ పరీక్షల కిట్లను ఏర్పాటు చేయాలని, మరణించిన వారికి పది లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌కు ఘన నివాళి



నవతెలంగాణ - ధరూర్
దివంగత వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని ధరూర్ మండల కాంగ్రెస్ నాయకులు డి ఆర్ శ్రీధర్, సిబిఎస్ ఫోరం మాజీ రావులు సోమవారం ధ రూర్ మండల కేంద్రంలో వైఎస్ ఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డియార్ శ్రీధర్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని వైఎస్సార్‌ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన డి ఆర్ శ్రీధర్, ఎంపీటీసీ హనుమంతు, డ్రైవర్ వెంకట రాములు మహా దేవుడు, గోస గోవిందు పెద్ద కిష్టన్న, ఎంపీటీసీ ఈదన్న, సంకట దేవన్న, సంకటి నాగరాజు, గుండన్న, లాజర్, బైలా తిమ్మన్న, సురేష్ తిమ్మన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - మల్దకల్
మండల కేంద్రంలో డాక్టర్ వైఎస్ఆర్ వర్ధంతిని పురస్కరించుకొని మల్దకల్ మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా వైఎస్ఆర్‌కు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మల్దకల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అమరవాయి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని వైఎస్సార్‌ని ప్రశంసించారు. అలాగే లిఫ్టెల్లి రాజశేఖర్ రెడ్డి, పెద్దొడ్డి రామకృష్ణలు మాట్లాడుతూ పేదలను ఆదుకొని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన వైఎస్ఆర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ రా మచంద్ర, మాజీ ఎంపీటీసీ తిమ్మన్న, మాజీ ఎంపీపీ గోవింద, మాజీ ఉప సర్పంచ్ సీతన, మల్దకల్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు భద్రో నా గన్న, జయసంరం, తుర్కరాజ్ తిమ్మప్పనాయక్ కాంగ్రెస్ నాయకులు బాలు, రాజ శేఖర్, లక్ష్మినారాయణ, పోస్టు రాజు, దానెల్, మల్లన్నలి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ లెటర్ అందజేత



నవతెలంగాణ - గట్టు
ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 2 లక్ష 50 వేల ఎల్ ఓ సి లెటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండలంలోని రాయపురం గ్రామానికి చెందిన ఐత్తన్న జనార్దన్‌కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన ఎల్ఓసీ లెటర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, చిట్టెం పురుషోత్తం రెడ్డి, మాజీ సర్పంచ్ నాగన్న, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి..

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- కలెక్టర్ బీ.ఎం సంతోష్





నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల
మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి, పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రజలందరూ తమవంతు భాగస్వామ్యం అందించాలని జిల్లా కలెక్టర్ బీ.ఎం. సంతోష్ పేర్కొన్నారు. సోమవారం ఐ.డీ.ఓ.సీ కలెక్టర్ ఛాంబర్‌లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీఓపీ) గణేష్ విగ్రహాలలో అధికంగా రసాయనాలు ఉండడంవల్ల, అవి పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు బదులుగా పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను వినియోగించాలని అన్నారు. వివిధ రంగులతో పీఓపీ గణేష్ విగ్రహాలకంటే మన రాష్ట్రములో తయారు చేయబడే మట్టి గణపతులు పర్యావరణానికి మంచిదని అన్నారు. వాటి వల్ల చెరువులు, సరస్సుల కాలుష్యం కాకుండా ఉంటాయని తెలిపారు. వినాయక చవితిని పర్యావరణ హిత పండుగగా జరుపుకోవాలన్న ఉద్దేశంతో ఈ ఏడాది తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి 8 అంగుళాల మట్టి వినాయక విగ్రహాలను అందించి, పర్యావరణం పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర వ్యాప్తంగా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శనలు ఆటో ట్రాలీల ద్వారా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలు, కళా జాత పోటీల నిర్వహణ, పాఠశాలలు, కళాశాలల్లో క్విజ్ పోటీలు నిర్వహించడంతో పాటు, చేతివృత్తుల వారికి మట్టి విగ్రహాల తయారీ పై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాసులు, ఆర్.డి.ఓ రామ్‌చందర్, ఏ.ఓ వీర భద్రప్ప, సి.సెక్షన్ సూపరింటెండెంట్ నరేష్, కాలుష్య నియంత్రణ మండలి మీడియా కో-ఆర్డినేటర్ సోమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంగడ్డ ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం : కలెక్టర్..

గుర్రంగడ్డ గ్రామ ప్రజలకు అన్ని విధాలుగా ప్రభుత్వం సహకరించి, సమస్య లను పరిష్కరిస్తామని కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. గద్వాల మండలంలోని గుర్రంగడ్డ గ్రామాన్ని ఎస్పీ టి.శ్రీనివాస రావుతో కలిసి కలెక్టర్ బోటు ద్వారా సందర్శించారు. కృష్ణా నదికి మధ్యలో ఉన్న ఈ దీవిని గ్రామానికి చేరుకొని, గ్రామం అంతా తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుర్రంగడ్డ గ్రామ అభి వృద్ధి కోసం తమ పూర్తి సహకారం ఉంటుందన్నారు. మీ సమస్యలను దృష్టిలో ఉం చుకొని, వాటి పరిష్కారం కోసం పూర్తి స్థాయిలో కృషి చేస్తామని అన్నారు. గుర్రంగడ్డ గ్రామం రవాణా సౌకర్యాల లోపంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యను త్వరలోనే బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకొని, మీకు సురక్షితమైన రవాణా సదుపాయం అందుబాటులోకి తీసుకురావడం కోసం తగిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో కరెంటు కొరత లేకుండా సంబం ధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. గ్రామంలోని రహదారులు వారిని త్వరలోనే బాగు చేస్తామని అన్నారు. గ్రామంలోని చిన్నారుల భవిష్యత్తు కోసం అంగన్వాడీ కేంద్రంలో టీచర్‌ను నియమిస్తామని, గ్రామ ప్రజ లకు ఆరోగ్య సేవలు అందించే సబ్ సెంటర్ కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉంటారని అన్నారు. గ్రామంలోని ఇసుక రీచ్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో పరిశుభ్రతతో పాటు, అన్ని సమస్య లను ఎంపీ డీఓ నిరంతరం మానిటర్ చేయాలని సూచించారు. గుర్రం గడ్డ గ్రా మ సందర్శన అనంతరం కలెక్టర్, ఎస్పీ బోటు ద్వారా తిరిగి బీచ్ పల్లి వరకు ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ తహసీల్దార్ మల్లికార్జున్, డీ.ఎం.హెచ్.ఓ సిద్దప్ప, డాక్టర్ ఎంజెల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నేత కార్మికులకు చెక్కుల అందజేత



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల
చేనేత కార్మికులకు కోసం ఆహర్నిశలు కృషిచేసిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి, గద్వాల చేనేత మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆక్కల శ్రీనివాసులు, గద్వాల తాలూకా చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు ఆక్కల శాంతారాం ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలో చేనేత కార్మికుల కొరకు ప్రవేశపెట్టిన పథకంలో ముఖ్యమైనది, టిఫ్ట్ ఫండ్, చేనేతకు చేయూత పథకం, చేనేత కార్మికులకు నెలవారీగా సంపాదన ఆదాయంలో 8శాతం బ్యాంకు ఖాతాలో జమ చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం 16శాతం డబ్బులు కార్మికుల జమ చేసిన ఖాతాలో జమ చేయనుంది. ఈ త్రిఫ్ట్ ఫండ్.. పథకం కాలపరిమితి మూడు సంవత్సరాలు, ఇప్పటికే మూడు సంవత్సరాలు పూర్తయినవి. కార్మికులకు ప్రభుత్వం ద్వారా 11 నెలలు రావలసిన బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. గద్వాల నియోజకవర్గంలో మొత్తం 3200 మంది చేనేత కార్మికులు లబ్ధిదారులకు కాగా రూ. 4 కోట్ల 75 లక్షలు చెక్కులను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గద్వాల చేనేత కార్మిక సమక్షంలో ఆయా బ్యాంకుల మేనేజర్లకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేత కార్మికులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని అన్నారు. రైతుల మాదిరిగా రైతు బీమా పథకం మాదిరిగానే చేనేత కార్మికులకు చేనేత బీమా పథకం ప్రవేశపెట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు. గద్వాల నియోజకవర్గంలో చేనేత కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడ్డ తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య, లీడ్ బ్యాంకు మేనేజర్ అయ్యప్ప రెడ్డి, చేనేత ఏడీఓ రాజేశ్వర్ రెడ్డి, మంత్రి సురేష్, మహంకాళి కరుణాకర్, ఎ. సురేష్, గద్వాలలోని ఆయా బ్యాంక్ మేనేజర్లు, చేనేత కార్మిక నాయకులు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్ఐసీ వ్యవస్థాపక దినోత్సవం



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల
జోగులాంబ గద్వాల జిల్లాలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌లో సోమవారం ఎల్ఐసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్ర మంలో గద్వాల లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్, సీనియర్ బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేనే జర్ మాట్లాడుతూ ఎల్ఐసీ సంస్థ ఎల్ఐసీ 67 సంవత్సరాలు పూర్తి చేసుకుని 68 వ సంవత్సరంలో అడుగుపెడుతున్నది. ఎల్ఐసీ సంస్థ ప్రపంచం లోనే 24 ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థలలో అగ్రగామి కన్నా ఎల్ఐసీ సంస్థ 98. 35 శాతం క్లెయిమ్స్ చెల్లించబడినదన్నారు. అంతేకాకుండా ఎల్ఐసీ ఆస్తులు దాదాపుగా రూ.52 లక్షల కోట్లకు పైగానే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు మాట్లాడుతూ ఎల్ఐసీ సంస్థ చాలా గొప్పదని, ఖచ్చి సంస్థలో 98 661 ఎంప్లాయిస్ గా పని చేస్తున్నారన్నారు. అదేవిధంగా 14 లక్షల 14 వేల 743 మంది ఏజెంట్లు పనిచేస్తు న్నారన్నారు. అంతేకాకుండా 2023 2024 సంవత్స రానికి గాను పాలసీల మార్కెట్ షేర్ 69.91 శా తం ఉన్నదని, టోటల్ క్లెయిమ్స్ 221.80 లక్ష క్లెయిమ్ సెటిల్ చేసిందన్నారు. అమౌంట్ రూపంలో రూ. రెండు కోట్ల 30 లక్షల 272.54 కోట్ల అమౌంట్లు చెల్లించినట్లు తెలిపారు. పాల మెచ్యూరిటీ క్లెయిమ్స్ 93.48శాతం చెల్లించినట్లు తెలిపారు. అదేవిధంగా మరణించిన వారి క్లెయిమ్స్ 98. 35శాతం చెల్లిం చినట్లు పేర్కొన్నారు. ఎల్ ఐ సీ సంస్థ ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఎలాంటి కరెప్షన్ లేకుండా ఉంటే సంస్థ ఏదైనా ఉందని అంటే అది ఎల్ఐసీ సంస్థ అని గొప్పగా చెప్పుకోవచ్చునని అన్నారు. ఏఓ లు బషీర్, దివాకర్, జాన్, ఎల్ఐసీ శ్రీనివాసులు బ్రాంచ్ అధ్యక్షులు సురేశ్, పద్మావతి, రాఘవేంద్ర, రంగయ్య, శివశంకర్, చంద్రశేఖర్, కృష్ణ చైతన్య, నర్సింగ్, పద్మ, లక్ష్మీకాంత్, ఏజెంట్ల సంఘం నాయకులు కె ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి కే మురళీ, 60 మంది ఏజెంట్ విజయలు పాల్గొన్నారు.

ప్రయివేటు ల్యాబ్‌ల గుర్తింపు రద్దు చేయాలి : సీపీఐ(ఎం)



జోగులాంబ గద్వాల : రోగుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వ్యాధి నిర్ధారణ పరీక్షల పేరుతో రోగులను దోచుకుంటున్న ప్రైవేటు ల్యాబ్ ల గుర్తింపు రద్దు చేయడంతో పాటు రెఫర్ చేసే డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. శివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం అదనపు కలెక్టర్‌కి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోపించిన పారిశుద్ధ్యం కార ణంగా.. దోమల బెడద పెరిగి ప్రజలు అనారోగ్యాల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎం(ఎం) బృందం గత 3 రోజులుగా పట్టణంలోని వివిధ ప్రధాన ఆసుపత్రుల ల్యాబ్‌లైన వెన్నెల, బిందు సాగర్, ఆదిత్య రాఘవేంద్ర, సాయి కృష్ణ, విజయ భాస్కర్ రెడ్డి, వెంకటయ్య, ప్రసాంతి, సెంట్రల్, ఎస్ఎస్, నిధి, విజయ్ ఆపిల్ యువి ఎస్ఎస్ఎం ల్యాబ్ తదితర రోగ నిర్ధారణ కేంద్రాలు, ఆసుపత్రులను సందర్శించి రోగులతో మాట్లాడటంతో తమ దృష్టికి కొన్ని సమస్యలు వచ్చాయని తెలిపారు. డాక్టర్ రిఫర్ చేస్తేనే వ్యాధి నిర్ధారణ చేయాలని, ప్రైవేటు ల్యాబ్‌లు సెల్ఫ్ పేరుతో రోగులు వెళితే నేరుగా పరీక్షలు చేసి పంపుతున్నారని తెలిపారు. ల్యాబ్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న టెక్నీషియన్ కాకుండా అతని పేరుమీద నేర్చుకోవడానికి వచ్చిన వారు ఎక్కువగా పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. వ్యాధి నిర్ధారణ పరీక్ష చేసేందుకు తగిన సామర్థ్యం లేనివారు సైతం ల్యాబ్‌లను ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఆసుపత్రులలోని డాక్టర్లు రిఫర్ చేయడం వల్లనే అని ప్రస్తావించారు. ముందు ఎలిసా టెస్టు చేసి వ్యాధి నిర్ధారణ ఉంటే తర్వాత డెంగ్యూ టెస్టు చేయాలని కానీ డాక్టర్లు నేరుగా డెంగ్యూ టెస్టు చేయిస్తున్నారన్నారు. రోగికి అవసరం ఉన్న లేకున్నా అన్ని రకాల పరీక్షలను చేస్తూ రోగుల నుంచి అధికమొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. జిల్లా వైద్య అధికారులు లోతుగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రతి ల్యాబ్ లో ఏ పరీక్షకు ఎంత ధర వసూలు చేయాలో.. ధరల సూచిక ఏర్పాటు చేయాల్సి ఉండగా మెజారిటీ ల్యాబ్‌లు ఈ విధానాన్ని అమలు పరచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల అనంతరం రోగులకు బిల్లులు ఇవ్వడం లేదన్నారు. డెంగ్యూ టెస్టు కిట్ కేవలం రూ.150-200 మాత్రమే పడుతుందని, ప్రైవేటులో మాత్రం రూ. 1200-1500 వరకు వసూలు చేస్తున్నారని వాపోయారు. వ్యాధి నిర్ధారణ చేసే యంత్రాల సామర్థ్యం కూడా జిల్లా వైద్య అధికారులు క్లిష్ట స్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వైద్య విధాన పరిషత్ లో జిల్లా వ్యాప్తంగా 132 ల్యాబ్ లు మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకున్నాయని, గ్రామాలలో సైతం పుట్ట గొడుగులుగా పుట్టుకొస్తున్న ప్రైవేటు ల్యాబ్‌లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కొంత మంది డాక్టర్ లు తమ లాభార్జన కోసం రోగులను దయాగ్నోస్టిక్ సెంటర్ లకు వంపి వారిని నిలువు దోపిడీ చేస్తున్నారని వివర్శించారు. తక్షణమే జిల్లా వైద్య అధికార యంత్రాంగం ప్రైవేటు ఆసుపత్రులు ల్యాబ్‌లను సందర్శించి గుర్తింపు లేని ల్యాబ్‌లను సీజ్ చేయాలని, ప్రతి ల్యాబ్‌లో ధరల పట్టిక ఏర్పాటు చేసే విధంగా అందులో ఎండీ పథలజిస్ట్ ఉండే విధంగా వ్యాధి నిర్ధారణ యంత్రం నైపుణ్యత ఆధారంగా ధరలు నిర్ణయించే విధంగా ప్రతి పరీక్షకు బిల్లులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రజల తరఫున పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాజు, డి శివకృష్ణ వీరేష్, ఆంజనేయులు, బలరాం, శివ తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా రోడ్డు ..



నవతెలంగాణ - ఉండవల్లి
తుఫాను ప్రభావం వల్ల భారీ వర్షాలకు రోడ్డు దెబ్బతిని అధ్వానంగా మారాయి. ఉండవల్లి మానవపాడు చౌరస్తా ముఖ్య మార్గాలు దెబ్బతిని వెళ్లేందుకు పూలుపాడు వెనుపాడు, మానవపాడు మీదుగా రోడ్డు అధ్వానంగా తయారైంది. తుఫాను ప్రభావం వల్ల కురుస్తున్న వర్షాలకు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటూ రోడ్డుమీద వెళ్లడానికి వీళ్లు కాని పరిస్థితి ఏర్పడింది. రోడ్డు పనులు జరుగుతున్న వర్షాల ప్రభావం వల్ల పనులు నిలిపోవడం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. 44వ జాతీయ రహదారి నుంచి ఉండవల్లి వెళ్లేందుకు రోడ్డు గుంతలు గుంతలుగా ఏర్పడింది. ఉండవల్లి నుంచి లింగనవాయి వెళ్లే రోడ్డు దుస్థితి కూడా గుంతల మయంగా మారడంతో గుంతల్లో నీళ్లు నిల్వచేరి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. బైరాపురం రోడ్డు దారుణంగా తయారైంది. చిన్నపాటి వర్షానికి రాకపోకలకు నిలిచిపోయే పరిస్థితి. భారీ వర్షాల ప్రభావంతో రాకపోకలు నిలిచిపోయాయి. వర్షాల వల్ల రోడ్లు పూర్తిగా దెబ్బ తినడంతో ప్రయాణికులకు ప్రమాదాల బారిన పడే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతా ధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మతులు పనులు చేపట్టి రాకపోకలకు ఇబ్బంది లేకుండా రోడ్లను బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

నవతెలంగాణ - ధరూర్
మండలంలోని మాదురోజులుగా ఎడతెరిపి లేకుండా ముసురు వాన కురిసింది. ఆదివారం కురిసిన ముసురుకు జనజీవనం అతలాకుతలమైంది. బయటకు వెళ్లాలంటే జనం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. నీలహళ్లి గ్రామం లోని ఎస్సీ కాలనీలో కొమ్ము జంగిలమ్మ వారి 2 ఇళ్లు గోడలు కూలిపోయాయి. ఈ విషయం మండల అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని, గ్రామంలో కొన్ని మట్టి ఇండ్లు పూర్తిగా పడిపోయిన గ్రామాధికారులు తమ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోండి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల
2024-25 సంవత్సరానికి గాను గద్వాల జిల్లా ఎస్సీ/ ఎస్టీ/ బీసీ/ మైనారిటీ విద్యార్థుల నుండి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనముల దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి బీ. సరోజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్ట్ మెట్రిక్ కోర్సులు చదువుతున్న ఫ్రెష్, రెన్యువల్ విద్యార్థిని/ విద్యార్థులు తమ వివరాలను హ్టు://ఈపాస్.తెలంగాణ.గవ్.ఇన్ వెబ్సైట్ నందు డిసెంబర్ 31 వరకు దరఖాస్తు చేసుకోనుటకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, ప్రైవేటు కళాశాల యాజమాన్య ప్రతి నిధులు తమ విద్యార్థుల వివరాలను నమోదు చేయించాలన్నారు. దర ఖా స్తు ఫారాలను సంబంధిత జిల్లా కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

నవ తెలంగాణ - ధరూరు
జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండల కేంద్రంలో సోమవారం ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహం ధరూరులో విద్యార్థులకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ప్రభుత్వ హాస్టల్ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించిన విద్యార్థులకు కావాల్సిన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, హాస్టల్ వార్డెన్ నర్సింలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

- మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సరిత



నవతెలంగాణ - గట్టు
చిన్నోనిపల్లి గ్రామంలోకి రిజర్వాయర్ నుంచి గ్రామంలోకి వరదనీరు చేరుకుంటుండటంతో గ్రామస్తులు బిక్కుబిక్కుమని నిసాసాలు ఉంటు న్నట్టు అందోళన చెందుతున్న ఈ విషయం తెలుసుకున్న జెడ్పీ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత గ్రామస్తులతో కలిసి సోమవారం సందర్శించారు. దీంతో గ్రామస్తులు తమ సమస్యలను సరితకు విన్నవించారు. ఆర్ అండ్ ఆర్ సెంటర్ లో విద్యుత్, తాగునీటి, మౌలిక సదుపా యాలు కల్పించ కుండా గ్రామాన్ని ఖాళీ చేయా లంటూ అధికారులు తమపై ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఆయా సమస్యలకు బాధితుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్, ఇరిగేషన్ అధికారి తదిత రులు ఫోన్లలో చరవాణి ద్వారా సరిత మాట్లాడుతూ చిన్నోనిపల్లి రిజర్వా యర్ నిర్వాసితుల సమస్యలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు నష్టం జరుగక ముందే ఆర్ అండ్ ఆర్ సెంటర్ ను వినియోగంలోకి తీసుకువచ్చి, పెండింగ్‌లో ఉన్న బిల్లు లను అందించాలని సూచించారు. గతంలో 18వస్ట్ లో ఉన్న వారికి ప్లాట్లు ఇవ్వలేదని, ఇప్పుడు అలాంటి వారిని గుర్తించి నివాస గృహాల నిర్మాణం కోసం ప్లాట్లు మంజూరు చేయాలని సూచించారు. చిన్నోనిపల్లి గ్రామస్తులు ఎవరూ కూడా అధైర్య పడవద్దని ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ప్రతి ఒకరికి అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆమె వెంట చిన్నోనిపల్లి రిజర్వాయర్ నిర్వాసితులు, కాంగ్రెస్ మండల, గ్రామ నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు



నవతెలంగాణ - మల్దకల్
మండలంలోని నీలిపల్లి గ్రామంలో మండల విద్యుత్ శాఖ ఏఈ దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు. మండల లైన్‌మెన్ పెద్దర్ బీ.వెంకట రా ములు, అసిస్టెంట్ లైన్ మెన్ వీరేష్ ఆధ్వర్యంలో నీలిపల్లి గ్రామంలో వర్షా కాలం నేపథ్యంలో భాగంగా గ్రామ ప్రజలకు విద్యుత్ ప్రమాదం సంభవిం చకుండా శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో నూతన(క్రొత్త) విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నట్లు మండల లైన్ మ న్ పెద్దర్ బీ.వెంకటరాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గరకు వెళ్లకూడదని అన్నారు. ఇళ్లల్లో కరెంట్ స్విచ్ బోర్డ్ ల దగ్గర తడిగా ఉన్నట్లయితే గమనించి ఇళ్లల్లో విద్యుత్ వినియో గించుకోవాలని అన్నారు. చిన్న పిల్లలు, మూగ జీవాల పట్ల జంత యజమానులు, రైతులు జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు.

ఆదిశిల క్షేత్రంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - మల్దకల్
మండల కేంద్రంలోని స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాల యాన్ని శ్రావణ సోమవారం పురస్కరించుకొని అమావాస్య కావడంతో మల్దకల్ మాజీ జెడ్పీటీసీ పై ప్రభాకర్‌రెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక వంశ ధర్మకర్త ఆలయ చైర్మన్ ప్రహ్లాద రావు మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి దంపతులకు శేష వస్త్రంతో సత్కరించి దేవుని క్యాలెండర్‌ను అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఆలయ అర్చకులు రమేష్, ఆచార్యులు చంద్రశేఖర్ రావు, బాబా రావు, పద్మా రెడ్డి, ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలి: బీఎస్పీ అధ్యక్షులు బాలకృష్ణుడు

నవతెలంగాణ- నాగర్‌కర్నూల్ రూరల్



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల నుండి ఎడతెరిపి లేని వానలు కుం ావడంతో చెరువులు, కుంటలు నిండి ఉప్పొం గాయని కొల్లాపూర్ బీఎస్పీ అధ్యక్షులు పోతుగంటి బాల కృష్ణుడు అన్నారు. తద్వారా జిల్లాలోని కొల్లాపూర్ నియో జకవర్గ ప్రాంతంలో పలు గ్రామాలలో ఏరులై పారుతున్న చెరువులు కుంటలు, వాగులు చేతికొస్తున్న పంట పొలాలను ముంచివేయడంతో రైతులు ఆందోళన చెందారని అన్నారు. వర్షపు నీట మునిగిన పంటలకు నష్టపరిహారాన్ని అందించాలని కోరుతూ, సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందుకు సహకరించిన రైతన్నలకు, అధికారులకు పోతుగంటి బాలకృష్ణుడు కృతజ్ఞతలు తెలిపారు.

నష్టపోయిన పంట వివరాలను నమోదు చేసుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి రాజు



నవతెలంగాణ -నాగర్‌కర్నూల్ రూరల్

రైతులు సాగుచేసి, నష్టపోయిన పంట వివరాలను మండల విస్తరణ అధికారులతో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజు అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ మండలంలో గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో వరి పంటలకు నష్టం జరిగింది. దేశీ ఇటిక్యాల గ్రామంలో వరి పంట 30 ఎకరాల వరకు, పత్తి ఎనిమిది ఎకరాల వరకు నష్టం జరిగినదని ప్రాథమిక అంచనా వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్ రెడ్డి, గ్రామ రైతులు అచ్చిరెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా కురుస్తున్నటువంటి వర్షాలకు, పత్తి మొక్కజొన్న పంటలకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించడం జరిగినది అన్నారు. అదేవిధంగా గగ్గలపల్లి గ్రామంలో పంట రుణమాఫీ ఫ్యామిలీ నిర్ధారణ దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు నవీన్ రెడ్డి, ఫయాజ్, కాంగ్రెస్ నాయకులు అచ్యుతారెడ్డి పాల్గొన్నారు.

వర్షానికి కూలిన మట్టి ఇండ్లు

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి.

మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు మండలంలో 12 మట్టి మిద్దెలు పాక్షికంగా, పూర్తిగా కూలి నీలమట్టమైన సోమవారం వరకు తహసీల్దార్ కార్యాలయానికి దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ ఎండి యూసుఫ్ అలీ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి వెన్న చర్ల గ్రామంలో బండారు సరిత, వట్టిపల్లి కురుమయ్య, వి ఆంజనేయులు, మద్దని నిరంజన్, ముచ్చబోతుల పొన్నమ్మ లకు చెందిన మట్టి ఇండ్లు కూలిపోయాయని అలాగే గంట్రావు పల్లి గ్రామంలో కావలి గౌరమ్మ, పోలిశెట్టి యాదమ్మ ,చింతకుంట నాగయ్య, అధినారపు నర్సమ్మ, గుంట సుధాకర్ మట్టి ఇండ్లు కూడా వర్షానికి కూలిపోయాయని మరియు సాతాపూర్ గ్రామానికి చెందిన ఎండి షఫీ మట్టి ఇల్లు కూలిపోయినట్లు స్థానిక తహసీల్దార్ ఎండి యూసుఫ్ అలీ తెలిపారు.



ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

- మహనీయునికి నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు
- ఎర్రవల్లి మండల అధ్యక్షులు వెంకటేష్

నవతెలంగాణ - ఇటిక్యాల

ఎర్రవల్లి మండల కేంద్రంలోని ఎర్రవల్లి చౌరస్తా నందు దివంగత ముఖ్య మంత్రి మహనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిగారి 15 వ వర్ధంతి సందర్భంగా ఎర్రవల్లి మండల మరియు గ్రామ పంచాయతీ పరిధి నందు నివాళులర్పించారు. ప్రజల గుండెల్లో చిరకాలం చెరగని సంతకం చేసిన గొప్ప నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఎర్రవల్లి మండల అధ్యక్షులు వెంకటేష్ అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటే పేద ప్రజల గుండెచప్పుడన్నారు.

సంక్షేమ అభివృద్ధికి చిరు నామా అని ఆయన లేని లోటు ఎన్నటికీ తీర్చలేనిది భౌతికంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి మన మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో చిరకాలం జీవించే ఉన్నారని అలంపూర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ జోగుల రవి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మండల అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, అలంపూర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జోగుల రవి, రుక్మానందరెడ్డి, మద్దిలేటి, పెద్ద లక్ష్మన్న, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్, ఆదాము, ఉమాపతి నాయుడు, ప్రభుదాస్, నారా యణ, యువరాజు, రవి, రాంప్రసాద్, యూత్ కాంగ్రెస్ సోషల్



మీడియా జిల్లా కోఆర్డినేటర్ సంధ్య బాబు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు.

గణేష్ మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

- పార్టీల రాజకీయ నాయకులతో శాంతి సమావేశం
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

నవతెలంగాణ -వనపర్తిరూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నాడు హిందూ ముస్లిం క్రిస్టియన్ మత పెద్దలతో మరియు వివిధ పార్టీల రాజకీయ నాయకులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వంగా భారతదేశం విరజిల్లుతున్నదని ఒక మతాన్ని ఇంకో మతం వారిని ఆదరించుకుంటూ పండగలు జరుపుకునే సంస్కృతి మన వనపర్తి జిల్లాల్లో కూడా ఉన్నదని అన్ని మతాల సారం ఒకటేనని ఆయన అన్నారు. రానున్న రోజులలో జరిగే పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఇతర మతస్తులను గౌరవిస్తూ తమ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన అన్నారు. ఇలాంటి సందర్భాలలోని మన యొక్క ఐక్యతను చాటుకోవాలని అదేవిధంగా మన వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. పండుగల సమయంలో ఏమైనా చిన్న చిన్న సంఘటనలు జరుగుతున్నాయన్నారు. జరుగుతాయని విషయాన్ని పోలీసులకు తెలిపినట్లైతే పోలీసులు అవసరం అనుకున్న ప్రదేశాల్లో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని పోలీసులు నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూస్తారని దానికి ప్రజలంతా సహకారం అందించాలని ఆయన అన్నారు .ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే అలాంటి వారిపై ప్రత్యేకంగా పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు అదేవిధంగా వివిధ మతాలకు చెందిన అందరూ తమ యొక్క దేవాలయాల దగ్గర చర్చిల దగ్గర మసీదుల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ర్యాలీలు సభ్యులు సమావేశాలు నిర్వహించకూడదని ఆయన తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని ఇందుకోసం ముందుగా నిర్వాహకులు తాము ఏర్పాటు చేసుకున్నటువంటి గణేష్ ప్రతిమ ఎత్తు ఏర్పాటు చేస్తున్న ప్రదేశం నిమజ్జనం తేదీ ప్రదేశం మొదలైన సమాచారంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ ద్వారా మండపాల నిర్వాహకులు పూర్తి వివరాలు నమోదు చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారని గణేష్ మండపాలను ట్రాఫికుకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు.గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనలను దృష్టిలో ఉంచుకొని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలని ఒక పుస్తకాన్ని ఏర్పాటు చేసుకొని పోలీసు అధికారులు తనకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారని మండపాలు ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు ప్లాస్టిక్ సంచులు వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100 గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాందాస్ తేజవాత్ వనపర్తి ఆర్డీవో పద్మావతి వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు జిల్లా పంచాయతీ అధికారి రామ్మూర్తి జిల్లా ఫిషరీస్ అధికారి లక్ష్మప్ప వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు ముని నాయుడు జిల్లాలోని వివిధ మతాల కుల పెద్దలు రాజకీయ పార్టీల నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎంపీడీవో కృష్ణయ్య

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల అప్రమత్తంగా ఉండాలని.. శిథిలావస్థకు చేరిన పాడుబడ్డ ఇళ్లలో ప్రజలు ఉండరాదని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. ఊరుకొండ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో పోలే ఇస్తారయ్య, గడ్డం పద్మ నివాసాలలో ఉన్న వర్షపు నీటిని పరిశీలించారు. ఇళ్ల మధ్య ప్రమాద భరితంగా ఉన్న జకిలోనిబొంద ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం వల్ల నిండా నిండి పక్కనే ఉన్న ఇండ్లు నీట మునిగే ప్రమాదం ఉందని కాలనీవాసులు మండల పరిషత్ అధికారులకు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణయ్య మాట్లాడుతూ.. వర్షాల కారణంగా ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాలకు బయటకు రాకుండా సాధ్యమైనంత వరకు ఇళ్లలోనే ఉండాలని తెలిపారు. పాడుబడ్డ ఇళ్లలో ఉండకూడదని.. విద్యుత్ స్తంభాలకు, విద్యుత్ వైర్లకు దగ్గరగా పోకుండా దూరం పాటించాలని తెలిపారు. పాడి రైతులు తమ పాడి ఆవులను సురక్షితమైన ప్రదేశంలో ఉంచాలని తెలిపారు..ఎంపీడీవో వంగ సంతోష్ రెడ్డిని అభినందించారు. అదేవిధంగా మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో ఎస్సీ



కాలనీలో శితిలావస్థలో వున్న ఇండ్లను పరిశీలించి మూడు కుటుంబాలను ఎస్సీ కమ్యూనిటీ హాల్ యందు నివాసముండుటకు సూచించగా వారు వెంటనే కమ్యూనిటీ హాల్ కు మారడం జరిగింది. అందులో ఒక ఇల్లు పూర్తిగా కూలిపోవడం జరిగింది. అనంతరం జగబోయిన్ పల్లి గ్రామంలో గుడ్ గవర్నెన్స్ పారామీటర్స్ లో భాగంగా జాబ్ కార్డ్స్ అప్డేషన్, 7 రిజిస్టర్లు పరిశీలించారు. బాల్యాలోక్య తాండా యందు పారిశుధ్యం, ప్లాంటేషన్ పనులను వెంటనే పూర్తి చేయుటకు పంచాయతీ కార్యదర్శి, క్షేత్ర సహాయకులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, ఏపీఓ నర్సింలు, పంచాయతీ కార్యదర్శి మోతిలాల్ నాయక్, నాయకులు ఆరీఫ్, దయాకర్, పోలే ఇస్తారయ్య, గడ్డం పద్మ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

గురుకులాల్లో ఆధ్యాత్మికం పేరుతో మత రాజకీయాలు

రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాలని ఎమ్మెల్సీ కోదండరాంకు వినతి

నాగర్ కర్నూల్ రూరల్:ఎస్సీ గురుకులాల్లో విద్యార్థులకు మానసిక ఉల్లాసన్ని పెంపొందించేందుకు బ్రహ్మకుమారీస్ సంస్థతో టీఎస్ డబ్ల్యూఆర్ఇఐఎస్ కార్యదర్శి వి ఎస్ అలగు వర్షిని సెప్టెంబర్ 2న ఒప్పందం చేసుకున్నారు. ఈ.. ఆధ్యాత్మికం పేరుతో మత చాందస విధానాలను బోధించే బ్రహ్మకుమారీస్ సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, వెంటనే ఈ ఒప్పందాన్ని ఉపసంహరించుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఆచార్య కోదండరాంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలీ ఉల్లా ఖాద్రి, కల్లూరు ధర్మేంద్రలు మాట్లాడుతూ, గురుకుల కార్యదర్శి అలుగు వర్షిని ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని విద్యార్థుల మెదళ్లలోకి చొప్పించే విధంగా బ్రహ్మకుమారీస్ సంస్థతో ఒప్పందం చేసుకొందని ఆరోపి ంచారు. విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే విధానాలను అవలం బించాలని, రాజ్యాం గంలోని ఆర్టికల్ 51అ అధికరణలో స్పష్టం చేశారన్నారు. కానీ, గురుకులాల్లో విద్యార్థులపై మతబోధ రుద్దుతున్నారా..? అనే అనుమానాన్ని రేకెత్తిస్తున్నాయని వారన్నారు. గురుకులాల పరిధిలోని విద్యార్థుల్లో ఆందోళనలు తగ్గించి ఆత్మహత్యలను అరికట్టేందుకు అవగాహన కలిగించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు తీసుకుంటున్న చర్యలు అభినందనీయం అన్నారు. ఇందులో ప్రధానంగా ధ్యానం, మోటివేషన్, ఆందోళన నుంచి బయటపడటం వంటి అంశాలపై అవ గాహన కల్పించేందుకు సైకాలజిస్టులతో క్లాస్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ గురు కుల లో ఇటీవల చేపట్టిన ఉపాధ్యాయుల బది లీల్లో స్టూడెంట్ కౌన్సిలింగ్ సెల్ మూత పడ్డాయన్నారు. వాటిని సత్వరమే నియా మకాలు చేపట్టి కౌన్సిలర్లు, మానసిక నిపుణుల పోస్టును భర్తీ చేయాలన్నారు. మానసిక ఒత్తిడికి గురయ్యేటప్పుడు సైకాలజిస్టులతో క్లాసులు చెప్పించాలి తప్ప, ఆధ్యాత్మిక భావజాలాన్ని వృద్ధి బ్రహ్మకుమారి సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని ఉపసంహరించుకొనేలా కోదండరాం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఒప్పందని రద్దు చేయించేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.